www.prajavinikidi.com

RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం

తెలుగు దినపత్రిక

సంపుటి - 2 సంచిక -319 సోమవారం 3 ఫిబ్రవరి 2025 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజిలు -6 వెల - 3/-

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా వినికిడి

తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు

జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి

8978701613,7013016545

# బిసి జనాభా 46.25%



## సమాజంలో విప్లవాత్మకమార్పు దిశగా మా ప్రభుత్వం ముందుకెళ్తోంది

: మంత్రులు ఉత్తమ్, దామోదర,పొన్నం, సీతక్క

నేడు కేబినెట్ సబ్ కమిటీకి ఎస్సి వర్గీకరణపై నివేదిక



**మంత్రివర్గ ఉపసంఘానికి సమగ్ర కులగణన సర్వే నివేదిక అందజేత**

**రేపు కేబినెట్‌భేటీ, విస్తృత చర్చ అదే రోజు అసెంబ్లీలో ప్రవేశ పెట్టనున్న ప్రభుత్వం**

**సర్వే చారిత్రాత్మకం, రాహుల్ ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నాం**

**కొందరుఅడ్డుకోవాలని చూసినా.. అధికారులు విజయవంతం చేశారు**

ప్రజావినికిడి,(02 ఫిబ్రవరిహైదరాబాద్): జనాభా దామా షా నిష్పత్తి ప్రకారం స్థానిక సంస్థల ఎన్నికల లో రిజర్వేషన్లు కల్పించే లక్ష్యంతో రాష్ట్ర ప్ర భుత్వం సామాజిక, రాజకీయ, -ఆర్థిక, విద్య, ఉపాధిపై నిర్వహించిన సమగ్ర కులగణన స ర్వే నివేదిక ప్రభుత్వానికి అందింది. ఈ అం శంపై ఏర్పాటు చేసిన మంత్రివర్గ ఉప సంఘానికి రాష్ట్ర ప్రణాళిక శాఖ ఆదివారం నివేదికను అందజేసింది. దీనిపై చర్చించిన అనంతరం ఈ నివేదికను ప్రభుత్వానికి అందజేయనున్న ట్టు మంత్రివర్గ ఉప సంఘం చైర్మన్, మంత్రి ఉ త్తమ్‌కుమార్‌రెడ్డి మీడియాకు వెల్లడించారు. ఇ లా ఉండగా ఎస్సీ ఉప కులాల వర్గీకరణపై జ స్టిస్ డాక్టర్ షమీమ్ అక్తర్ నేతృత్వంలో ఏర్పా టు చేసిన ఏకసభ్య న్యాయ కమిషన్ తన నివేదికను సోమవారం మంత్రివర్గ ఉప సంఘాని కి అందజేయనున్నారు.

మిగతా 2లో.

# కేంద్రం కక్ష..వివక్ష

## కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలపై సవతి తల్లిప్రేమ



**బడ్జెట్‌లో మొండిచేయి చూపినమోడీ ప్రభుత్వంపై యుద్ధం ప్రకటిస్తున్నాం**

**కొన్ని రాష్ట్రాలకే కేటాయింపులు జరిపితే వికసిత్ భారత్ ఎలా సాధ్యం? కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్ రాజీనామా చేయాలి తెలంగాణ డిఎన్ఎ ఉంటే బిజెపి ఎంపిలు ఇప్పటికైనా గొంతెత్తాలి : పిసిసి చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్, మంత్రులు పొన్నం, సీతక్క**

**కేంద్రానికి వ్యతిరేకంగా నిరసన**

ప్రజావినికిడి,(02 ఫిబ్రవరిహైదరాబాద్): తెలుగింటి కోడలు నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టి న బడ్జెట్ దేశ సమగ్ర అభివృద్ధికి కాకుండా కేవలం రాజకీయ ప్రయోజనాలకే కేటాయించినట్లుగా ఉందని పిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ విమర్శించారు. తెలంగాణ సహా కాంగ్రెస్ పార్టీ పాలిత రాష్ట్రాలపై బిజెపి చూపిస్తున్న వివక్ష, రాజకీయ క క్షకు ఈ బ్జెట్ కేటాయింపులే నిదర్శనమని వ్యాఖ్యానించారు. సాధారణ బడ్జెట్‌లో తెలంగాణ రాష్ట్రానికి కేంద్రం మొండిచేయి చూపినందుకు నిరసన గా డాక్టర్ బాబా సాహెబ్ బీఆర్ అంబేద్కర్ వి గ్రహం సాక్షిగా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వంపై యుద్ధం ప్రకటిస్తున్నట్లు పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ వెల్లడించారు. సాధారణ బడ్జెట్‌లో తెలంగాణ రాష్ట్రంపై వివక్షకు నిరసనగా ఆదివా రం

మిగతా 2లో.



2లో.

## ఒక రోజు ముందుగానే

తెలంగాణ అసెంబ్లీ ప్రత్యేక సమావేశం ప్రకటన విడుదల చేసిన అసెంబ్లీ కార్యదర్శి

సభ ముందుకు రానున్న కులగణన, ఎస్సీ వర్గీకరణ నివేదికలు

అసెంబ్లీ సమావేశాలకు ముందు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన కేబినెట్ భేటీ

# హనుమకొండలో గర్జించిన బిసిలు

ప్రజావినికిడి,(02 ఫిబ్రవరిహనుమకొండ ): బిసిల జనాభా 60 శాతానికి పైగా ఉన్నా రాజకీయ, ఆర్థిక, సామాజిక రంగాల్లో వివక్ష నేటికీ కొనసాగుతోందని పలువురు జాతీయ, రాష్ట్ర ఉద్యమ నాయకులు ధ్వజమెత్తారు. హనుమకొండ ఆర్ట్ అండ్ సైన్స్ కళాశాల మైదానంలో ఆదివారం జరిగిన బిసి రాజకీయ యుద్ధభేరి సభ దద్దరిల్లింది. వందకు పైగా గల బిసి కులాలు ఎంఎల్‌సి తీన్మార్ మల్లన్న సారధ్యంలో ఏర్పాటు చేసిన ఈ సభకు రాజకీయ, ఆర్థిక, సామాజిక రంగాలలో తమ వాటా కోసం గర్జించారు. ఈ సభకు ముఖ్య అతిథిగా తీన్మార్ మల్లన్న హాజరు కాగా విశిష్ట అతిథిగా రాజ్యసభ సభ్యుడు, బిసి సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య, తమిళనాడుకు చెందిన రాజ్యసభ సభ్యుడు విల్సన్, బిసి మండల్ మనుమడు ప్రొఫెసర్ సూరజ్ మండల్, మాజీమంత్రి మోత్కుపల్లి నర్సింహులు, ఎంఎల్‌ఎసి బస్వరాజు సారయ్య, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి,బిసి ఇంటలెక్చువల్ ఫోరం కన్వీనర్ టి. చిరంజీవులు, మాజీ ఎంఎల్‌ఎసి పూల రవీందర్, జమాతే ఇస్లామి రాష్ట్ర



అధ్యక్షుడు ఎంకేఎం జాఫర్, బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కృష్ణాగౌడ్ తదితరులు హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయా నేతలు మాట్లాడుతూ.. దేశంలో, రాష్ట్రంలో గడిచిన 77 సంవత్సరాలుగా బిసిలకు తీరని అన్యాయం జరుగుతున్నదని మండిపడ్డారు. గొర్రెలు, బర్రెలు, ఇండ్లు, స్థలాల కోసం అగ్రవర్ణాల నాయకులను అడుక్కుంటూ బిసిలు బిచ్చగాళ్లలా బతుకుతున్నారని అన్నాం

మిగతా 2లో.



2లో.

## మోస్ట్ వాంటెడ్ క్రిమినల్ బత్తుల ప్రభాకర్ అలియాస్ రాహుల్ రెడ్డి...

ఘరానా నేరగాడు బత్తుల ప్రభాకర్ ను అదుపులోకి తీసుకున్న పోలీసులు

వివరాలు తెలిపిన డీసీపీ వినీత్

## అన్నపూర్ణ తెలంగాణను ఆత్మహత్యల తెలంగాణగా చేశారు :కెటిఆర్



2లో.

# అదరగొట్టిన అమ్మాయిలు

ఐసీసీ అండర్-19 వరల్డ్ కప్ విజేత టీమిండియా






**తెలుగమ్మాయి త్రిష ఆల్ రౌండ్ షో...**

**మలేసియాలో ఐసీసీ అండర్-19 మహిళల టీ20 వరల్డ్ కప్ ఫైనల్లో టీమిండియా × దక్షిణాఫ్రికా**

**9 వికెట్ల తేడాతో నెగ్గిన భారత అమ్మాయిలు**

2లో

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# అదరగొట్టిన అమ్మాయిలు



ప్రజావినికిడి,(02 ఫిబ్రవరిహైదరాబాద్):
టీమిండియా అమ్మాయిలు అదరగొట్టేశారు. ఐసీసీ అండర్-19 మహిళల టీ20 వరల్డ్ కప్ లో విజేతలుగా నిలిచారు. ఇవాళ మలేసియా రాజధాని కౌలాలంపూర్ లో జరిగిన టోర్నీ ఫైనల్లో భారత మహిళల జట్టు 9 వికెట్ల తేడాతో దక్షిణాఫ్రికాను చిత్తు చేసింది. దక్షిణాఫ్రికా నిర్దేశించిన 83 పరుగుల లక్ష్యాన్ని భారత్ కేవలం 11.2 ఓవర్లలో 1 వికెట్ మాత్రమే కోల్పోయి ఛేదించింది.

తెలుగమ్మాయి గొంగడి త్రిష ఆల్ రౌండ్ షోతో అదరగొట్టింది. బౌలింగ్ లో 3 వికెట్లు తీయడమే కాకుండా, ఓపెనర్ గా బరిలో దిగి 33 బంతుల్లో 44 పరుగులు చేసి అజేయంగా నిలిచింది. త్రిష స్కోరులో 8 ఫోర్లు ఉన్నాయి.మరో ఓపెనర్ జి.కమలిని 8 పరుగులకే అవుటైనా... వన్ డౌన్ బ్యాటర్ సనికా చల్కేతో కలిసి త్రిష ఇన్నింగ్స్ ను ముందుకు నడిపించింది. సనికా చల్కే 22 బంతుల్లో 4 ఫోర్లతో 26 పరుగులు చేసింది. సనికా చల్కే విన్నింగ్ షాట్ గా ఫోర్ కొట్టి టీమిండియా శిబిరాన్ని సంబరాల్లో ముంచెత్తింది. సఫారీ బౌలర్లలో కెప్టెన్ కేలా రీనెకె 1 వికెట్ తీసింది. కాగా, ఇప్పటివరకు ఈ టోర్నీ రెండు సార్లు నిర్వహించగా... రెండు పర్యాయాలు టీమిండియానే టైటిల్ సాధించింది. 2023లో జరిగిన ఐసీసీ అండర్-19 వరల్డ్ కప్ లో టీమిండియ ఫైనల్లో ఇంగ్లండ్ ను ఓడించి చాంపియన్ గా నిలిచింది. ఇప్పుడు వరుసగా రెండోసారి టోర్నీలో విజేతగా అవతరించింది.




# మోస్ట్ వాంటెడ్ క్రిమినల్ బత్తుల ప్రభాకర్ అలియాస్ రాహుల్ రెడ్డి...

### ఘరానా నేరగాడు బత్తుల ప్రభాకర్ ను అదుపులోకి తీసుకున్న పోలీసులు

### వివరాలు తెలిపిన డీసీపీ వినీత్

ప్రజావినికిడి,(02 ఫిబ్రవరిహైదరాబాద్): పోలీసులు గత రాత్రి గచ్చిబౌలిలోని ప్రిజమ్ పబ్ వద్ద ఘరానా నేరస్తుడు బత్తుల ప్రభాకర్ ను అదుపులోకి తీసుకున్న సంగతి తెలిసిందే. పబ్ వద్దకు ప్రభాకర్ వచ్చాడన్న సమాచారంతో అక్కడికి వెళ్లిన పోలీసులపై... ప్రభాకర్ రెండు రౌండ్లు కాల్పులు జరిపాడు. అనంతరం అతడ్ని అదుపులోకి తీసుకున్న పోలీసులు అతడి నుంచి రెండు తుపాకులు, 23 బుల్లెట్లు స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనకు సంబంధించిన డీసీపీ వినీత్ మీడియాకు వివరాలు తెలిపారు. బత్తుల ప్రభాకర్ అలియాస్ రాహుల్ రెడ్డి చిత్తూరు జిల్లాకు చెందినవాడు అని వెల్లడించారు. అతడిపై ఏపీ, తెలంగాణ రాష్ట్రాల్లో 80 వరకు కేసులు ఉన్నాయని... పలు కేసుల్లో అతడు మోస్ట్ వాంటెడ్ గా ఉన్నాడని తెలిపారు. తెలుగు రాష్ట్రాల్లోనే కాకుండా తమిళనాడు, కేరళ, కర్ణాటక రాష్ట్రాల్లోనూ అతడు నేరాలకు పాల్పడిన చరిత్ర ఉందని డీసీపీ వివరించారు. పోలీసులకు దొరక్కుండా తప్పించుకోవడం ఎలా అనేది యూట్యూబ్ వీడియోలు చేసి నేర్చుకునేవాడని తెలిపారు. "ఇప్పటిదాకా బత్తుల ప్రభాకర్ 66 కేసుల్లో అరెస్ట్ అయ్యాడు. 2022లో అనకాపల్లి కోర్టుకు తీసుకెళుతున్న సమయంలో తప్పించుకుని పారిపోయాడు. అప్పటినుంచి అతడు దొరకలేదు. గతరాత్రి గచ్చిబౌలిలోని ప్రిజమ్ పబ్ వద్ద అతడ్ని పట్టుకున్నాం. ఈ క్రమంలో ఓ కానిస్టేబుల్ పై కాల్పులు జరపడంతో, ఆ కానిస్టేబుల్ కాలికి గాయమైంది" అని డీసీపీ చెప్పారు.ప్రభాకర్ ను అదుపులోకి తీసుకుని విచారించామని, అతడిచ్చిన సమాచారంతో అతడి నివాసంలో సోదాలు జరిపి 428 బుల్లెట్లు స్వాధీనం చేసుకున్నామని చెప్పారు. గతంలో జైల్లో ఉన్న సమయంలో తనతో గొడవపడిన తోటి ఖైదీని చంపడానికి బత్తుల ప్రభాకర్ బీహార్ లో తుపాకీ కొనుగోలు చేశాడని డీసీపీ వినీత్ వెల్లడించారు.

# బిసి జనాభా 46.25%

(మొదటి పేజి తరువాయి)

ఈ రెండింటిపై చర్చిం చి ఆమోదించడానికి మంగళవారం మంత్రిమండలి సమావేశం ఏర్పాటు చేసినట్టు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. మంత్రిమండలి ఆ మోదించిన వెంటనే అదే రోజు ప్రత్యేకంగా అ సెంబ్లీ సమావేశమై దీనికి చట్టబద్ధత కల్పించనున్నది.

రాష్ట్ర ప్రభుత్వానికి తాము సమర్పించనున్న కులగణన సర్వే నివేదికలోని అంశాలను మంతివర్గ ఉప సంఘం చైర్మన్, మంత్రి ఉత్తమ్, తన సహచర సభ్యులు మంత్రులు దామోదర రాజనరసింహ, పొన్నం ప్రభాకర్, సీతక్కతో కలిసి మీడియాకు వెల్లడించారు. బీ సీల జనాభా 56.33 తేలింది. ఇందులో బీసీ లు 46.25శాతం కాగా బీసీ ముస్లింల జనా భా10.08శాతంగా తేలింది.మొత్తంగా బీసీల జనాభా56.33శాతంగా లెక్క తేలింది. అలాగే ఎస్సీలు 17.43 శాతం, ఎస్టీలు 10.45 శాతం, ఓసీ ముస్లింలు 2.48 శాతం, అగ్రకులాలు 13.31 శాతం మేరకు ఉన్నట్లు నివేదికలో తేలినట్టు మంత్రివర్గ ఉపసంఘం వెల్లడించింది. ఏడాది క్రితం మంత్రివర్గం తీసుకున్న నిర్ణయం మేరకు అసెంబ్లీలో తీర్మాణం చే సి ఏడాది లోగా కులగణన సర్వేను పూర్తిచేసి ప్రభుత్వం తన చిత్తశుద్దిని నిరూపించుకుందని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. సరిగ్గా ఏడాది కిందట రాష్ట్ర ప్రభుత్వం కులగణన సర్వేకు నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. రాష్ట్రంలో యాబై రోజుల వ్యవధిలో కులగణన పూర్తి చేయడం చరిత్రాత్మకమని మంత్రివర్గ ప సంఘం చైర్మన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి, కో చైర్మన్ దామోదర రాజనరసింహ, సభ్యులు పొన్నం ప్రభాకర్, సీతక్క కొనియాడారు.

రాష్ట్రంలో కులగణన, దాని ఆవశ్యకతలను వివరిస్తూ ఈనెల 4వ తేదీన ఉదయం పది గంటలకు కేబినెట్ సబ్ కమిటీ నివేదికపై మంత్రి వర్గ సమావేశం నిర్ణయం తీసుకుంటుందని, అదే రోజు పదకొండు గంటలకు శాసనసభలో చర్చ జరుగుతుందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు. రాష్ట్ర వ్యాప్తంగా 3,54,77,554 మందిని 50 రోజుల వ్యవధిలో సర్వే నిర్వహించి అద్భుతమైన రికార్డును నమోదు చేసిందని ఆయన పేర్కొన్నారు.2023 ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ అధినేత, లోక్‌సభలో ప్రధాన ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ తెలంగాణ ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం అమలులోకి తీసుకు రావడం చరిత్రాత్మక అంశంగా ఆయన అభివర్ణించారు. ప్రణాళిక శాఖ ఆధ్వర్యంలో జరిగిన ఈ సర్వే వివరాలను వెయ్యిపేజీలతో కూడిన పుస్తకం రూపంలో ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, రాష్ట్ర నోడల్ అధికారి అనుదీప్ దురిశెట్టి ఆదివారం మధ్యాహ్నం సచివాలయంలో మంత్రివర్గ ఉపసంఘం చైర్మన్ కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలోని మంత్రివర్గ ఉప సంఘానికి అందజేశారు. సామాజిక న్యాయానికి వేస్తున్న పెద్ద పీట వేసేందుకు ఈ సర్వే ఇతోదికంగా ఉపయోగపడుతుందని మంత్రి ఉత్తమ్ అన్నారు. ఈనెల 4వ తేదీన ఉదయం పది గంటలకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తీసుకుని పదకొండు గంటలకు అసెంబ్లీలో చర్చకు పెట్టనున్నట్లు ఆయన తెలిపారు.

కులగణన సమగ్ర సర్వే కార్యక్రమం యాబై రోజుల్లో పూర్తిచేసి రికార్డు సృష్టించినట్లు మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొన్నం ప్రభాకర్ లు చెప్పారు. సరిగ్గా ఏడాది క్రితం నిర్ణయం తీసుకుని ఏడాదిలోపే దానికి చట్టబద్ధత కల్పించేందుకు ప్రభుత్వం చేస్తున్న సాహసోపేత నిర్ణయంగా వారు అభివర్ణించారు. సర్వేకు 96.9 శాతం మంది సహకరించారని, 3.54కోట్ల మంది సర్వేలో పాల్గొని తమ పూర్తి వివరాలు అందజేశారని, కేవలం 3.01 శాతం (16 లక్షల మంది) వివిధ కారణాల వల్ల సర్వేలో పాల్గొనలేకపోయారని చెప్పారు.కర్నాటక, బీహార్ సర్వేలను అధ్యయనం చేసి ఎలాంటి లోటుపాట్లకు ఆస్కారం లేకుండా రాష్ట్ర ప్రభుత్వం పకడ్బందీగా కులగణన సర్వే పూర్తిచేసిందని మంత్రులు చెప్పారు. స్వాతంత్య్రం తర్వాత జరిగిన అతిపెద్ద సర్వే ఇది అన్నారు. సర్వేలో 94,863 మంది ఎన్యూమరేటర్లు, 9,628 మంది సూపర్‌వైజర్లు, 94,261 ఎన్యూమరేటర్ బ్లాక్స్‌తో 96.9% తెలంగాణ కుటుంబాలను కేవలం యాబై రోజుల్లో పూర్తి చేసి దేశంలోనే రికార్డు సృష్టించినట్లు వెల్లడించారు.

గవర్నర్‌తో సర్వే మొదలు

రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ తొలి స్పందనకర్తగా పాల్గొని అధికారికంగా సర్వే ప్రారంభించిన విషయాన్ని మంత్రులు ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ సర్వే నమోదుకు 76వేల మంది డేటా ఎంట్రీ ఆపరేటర్లు 36 రోజుల్లో పూర్తి సమాచారాన్ని డిజిటలైజ్ చేశారని తెలిపారు. సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ సాఫల్యంగా అమలు కోసం డిజిటల్ మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేసిందని చెప్పారు. కుల గణన సర్వేను అడ్డుకునేందుకు కొందరు వ్యక్తులు ప్రయత్నించినప్పటికీ ప్రజల సహకారంతో దానిని విజయవంతం చేశామని మంత్రులు తెలిపారు. సర్వే విషయంలో తప్పుడు ప్రచారాలు, హైకోర్టులో పిల్‌లు దాఖలు కావడం వంటివి ఎదురు అయ్యాయని వారు వివరించారు. కానీ, న్యాయస్థానం ప్రభుత్వానికి అనుకూలంగా తీర్పునివ్వడంతో సర్వే సమగ్రంగా కొనసాగిందన్నారు. 1.03 లక్షల ఇళ్లు తలుపులు వేసి ఉండటం, 1.68 లక్షల కుటుంబాలు మొదట్లో పాల్గొనడానికి సంకోచించడం, 84,137 ఇళ్లు నివాసేతరంగా ఉండటం వంటి సమస్యలు సర్వేలో ఎదురైనట్లు వివరించారు.

డాటా బేస్‌లో ముందంజ

తెలంగాణ డేటా ఆధారిత పరిపాలనలో ముందంజలో ఉందని కులగణన సర్వే ద్వారా వెల్లడించిందని మంత్రులు చెప్పారు. ఇది కేవలం డేటా సేకరణ ప్రక్రియ మాత్రమే కాకుండా, సామాజిక న్యాయ విప్లవంగా వారు పేర్కొన్నారు. తెలంగాణ పెద్ద స్థాయి డేటా సేకరణలో కొత్త ప్రమాణాలను నెలకొల్పిందని, ఈ సర్వే ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు.

కులగణనలో పురుషులు 50.51 శాతం

కులగణన సర్వేలో పాల్గొన్న వారు 3,54,77,554 మంది కాగా, వారిలో పురుషులు 17921183 మంది(50.51 శాతం), మహిళలు 17542597 మంది(49.45 శాతం), థర్డ్ జండర్ 13774 మంది (0.04 శాతం) చొప్పున ఉన్నారు.

# కేంద్రం కక్ష..వివక్ష

(మొదటి పేజి తరువాయి)

ట్యాంక్ బండపై ఉన్న బి.ఆర్ అంబేద్కర్ వి గ్రహం వద్ద పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌ డ్ సారథ్యంలో నల్లబ్యాడ్జీలు ధరించి, నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ప్రధాని మోడీకి వ్యతిరేకం గా నినాదాలు చేశారు.అనంతరం పిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ.. ఫిబ్రవరి 3వ తేదీన(సోమవారం) కేంద్రం వైఖరికి నిరసన గా రాష్ట్రవ్యాప్తంగా గల్లీ నుంచి పట్టణం వరకు రా ష్ట్ర వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపట్టాలని పార్టీ కేడర్‌కు పిలుపునిచ్చారు. ఈ నిరసన కార్యక్రమాల్లో ప్రధానమంత్రి, ఆర్థిక మంత్రి, తెలంగా ణ కేంద్ర మంత్రుల దిష్టి బొమ్మ లను దగ్ధం చేయాలని పేర్కొన్నారు. తెలంగాణ సంక్షేమం, అభివృ ద్ధి, రాజకీయాలు పక్కన పెట్టి పార్టీలకు అతీతంగా అందరు కలిసి రావాలని

సూచించారు. రాష్ట్రానికి కేంద్ర నిధులు ఇచ్చే వరకు శాంతియుతంగా పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. రాష్ట్రానికి చెందిన ఇద్దరు కేంద్ర మంత్రులు బండి సంజయ్, కిషన్ రెడ్డికి రాష్ట్రాభివృద్ధి పట్టదా..? అంటూ వారిని ఆయన నిలదీశారు. తెలంగాణ పట్ల ప్రేమ ఉంటే బండి సంజయ్, కిషన్ రెడ్డిలు తమ కేంద్ర మంత్రి పదవులకు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ కోసం సీఎం రేవంత్, మంత్రులు ఒంటరి పోరాటం చేస్తున్నారని పేర్కొన్నారు.కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు నిధులు ఇవ్వకుండా నిర్లక్ష్యం ప్రదర్శించారని విమర్శించారు. అనేకసార్లు రాష్ట్ర ప్రభుత్వం నుంచి ప్రతిపాదనలను పంపినా బుట్టదాఖలా చేశారన్నారు. కేంద్రప్రభుత్వం బిజెపి పాలిత రాష్ట్రాలకు నిధులు కేటాయిస్తూ.. తెలంగాణకు అన్యాయం చేస్తోందని ఆరోపించారు. సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధంగా మోడీ సర్కార్ వ్యవహరిస్తోందని దుయ్యబట్టారు. తెలంగాణ రాష్ట్రం ఎంతో సహాయపడుతుంటే కేంద్ర ప్రభుత్వం రాష్ట్రం పట్ల వివక్ష చూపిందన్నారు. కేంద్రం వివక్షను ప్రజాక్షేత్రంలోనే ఎండగట్టాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. రాష్ట్రంలో చేపడుతున్న వివిధ ప్రాజెక్టులకు సాయం చేయాలని పలుమార్లు కేంద్రానికి నివేదికలు ఇచ్చినా పట్టించుకోలేదన్నారు. రాష్ట్రం నుంచి 8 మంది ఎంఎల్ఎలు, 8 మంది ఎంపిలు ఉంటే కేంద్రం తెలంగాణకు గాడిదగుడ్డు ఇచ్చిందని ఎద్దేవా చేశారు.తెలంగాణ అభ్యున్నతి కోసం రాజకీయాలకతీతంగా ప్రతి తెలంగాణ పౌరుడు ఏకతాటిపైకి రావాల్సిన అవసరం ఉందన్నారు. కేంద్రం కక్షపూరిత వైఖరికి నిరసనగా బిఆర్ఎస్, తెలంగాణ వాదులు ముందుకు రావాలని మరోమారు పిలుపునిచ్చారు. మాటిమాటికి ప్రతిపక్ష బిఆర్ఎస్, బిజెపి నేతలు సిఎం రేవంత్ ఢిల్లీ పర్యటనను విమర్శిస్తారని, ఇప్పుడు బడ్జెట్ కేటాయింపులపై వారు ఏం సమాధానం చెబుతారు..? అని ప్రశ్నించారు. రాష్ట్ర నిధుల కోసం సిఎం రేవంత్, మంత్రులు ఢిల్లీకి వెళ్లి ప్రధానమంత్రిని కలిసి యాచించిన తెలంగాణకు ఒరిగింది ఏమీ లేదని ఆయన పేర్కొన్నారు. కేంద్ర మంత్రులు ప్రధాని వద్దకు ఎన్నిసార్లు వెళ్లినా చివరకు మొండి చేయి చూపారన్నా రు. తెలంగాణ నుంచి కేంద్రంకు వెళ్తున్న పన్నులను దృష్టిలో పెట్టుకుని నిధులు కేటాయించాలన్నారు. శనివారం నాటి బడ్జెట్ ఎన్నికల బడ్జెట్ తప్ప కేంద్ర బడ్జెట్ కాదన్నారు. బిజెపి బడ్జెట్ స్వార్థ బడ్జెట్ అని ఆరోపించారు. తెలంగాణ అంటే బిజెపికి పిచ్చి విద్వేషం అని విమర్శించారు. ప్రజలు ఆలోచించాలన్నారు .తెలంగాణ రాష్ట్రానికి అన్యాయం జరుగుతూనే ఉందని మాజీ మంత్రి, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ అన్నారు. మనమందరం ఐక్యతతో పోరాడాలని పిలుపునిచ్చారు. తొలుత అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి పిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ నివాళులు అర్పించారు. కార్యక్రమంలో మంత్రులు, ఎంఎల్ఎలు, ఎంఎల్‌సిలు, కార్పొరేషన్ చైర్మన్లు ఉన్నారు. ఎంపి అనిల్ యాదవ్, ప్రభు త్వ సలహాదారు షబ్బీర్ అలీ, ఏఐసీసీ కార్యదర్శి సంపత్ కుమార్, ఎంఎల్ఎలు గణేష్, ఈర్లపల్లి శంకర్, నాగరాజు, డిసిసి అధ్యక్షులు రోహిన్ రెడ్డి, కార్పొరేషన్ చైర్మన్‌లు మెట్టు సాయి కుమార్, మల్రెడ్డి రాంరెడ్డి, చల్ల నర్సింహారెడ్డి, రియాజ్, మహిళ కాంగ్రెస్ చీఫ్ సునీత రావ్, సామ రాంమోహన్ రెడ్డి, నియోజక వర్గ ఇంచార్జ్‌లు భారీ నిరసన, ధర్నాలో పాల్గొన్నారు.

# హనుమకొండలో గర్జించిన బిసిలు

(మొదటి పేజి తరువాయి)

. బిసిలకు అన్యాయం జరుగుతున్నదని తెలిసినా ఆయా రాజకీయ పార్టీలలోని బిసి నాయకులు స్పందించడం లేదని, ఆత్మ పరిశీలన చేసుకోవడం లేదని అన్నారు. కేంద్ర ప్రభుత్వం కూడా కార్పొరేట్ వర్గాల కోసం పనిచేస్తున్నదని, బిసిల సంక్షేమాన్ని విస్మరించిందని విమర్శించారు. ఇప్పటికైనా రాజ్యాధికారంలో భాగస్వామ్యం కోసం కొట్లాడి సాధించుకోవాలని పిలుపునిచ్చారు.

కామారెడ్డి డిక్లరేషన్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈడబ్ల్యూఎస్ బిల్లును రద్దు చేయాలని, బిసిలకు 42 శాతం రిజర్వేషన్ కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ సభకు జిల్లా బిసి జెఎసి చైర్మన్, టీచర్స్ ఎంఎల్‌ఏసి అభ్యర్థి సుందర్ రాజ్ యాదవ్ అధ్యక్షత వహించగా వివిధ సంఘాల నాయకులు ఈగ మల్లేషం, సురేష్ యాదవ్, ఏపూరి సోమన్న, మిట్టపల్లి సురేందర్, బొనగాని యాదగిరి గౌడ్, చాపర్తి కుమారస్వామి, తెలంగాణ తొలి అమరుడు శ్రీకాంతా చారి తల్లి శంకరమ్మ, ఎం. కుమార్ యాదవ్, వేణుగోపాల్ గౌడ్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఒక రోజు ముందుగానే

### తెలంగాణ అసెంబ్లీ ప్రత్యేక సమావేశం

ప్రజావినికిడి,(02 ఫిబ్రవరిహైదరాబాద్):
తెలంగాణ అసెంబ్లీ ప్రత్యేక సమావేశం ఒక రోజు ముందుగానే నిర్వహించనున్నారు. కులగణన, ఎస్సీ వర్గీకరణ అంశాలపై చర్చించేందుకు ఈ నెల 5న కేబినెట్ భేటీ నిర్వహించి అనంతరం అసెంబ్లీ ప్రత్యేక సమావేశంలో వీటిపై చర్చించాలని భావించారు. ఈ విషయాన్ని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్వయంగా ఈ నెల 1వ తేదీన వెల్లడించారు. అయితే ఒక రోజు ముందుగానే అంటే ఈ నెల 4వ తేదీనే తెలంగాణ అసెంబ్లీ ప్రత్యేక సమావేశం నిర్వహిస్తున్నారు. ఈ మేరకు శాసనసభ కార్యదర్శి నరసింహాచార్యులు ప్రకటన విడుదల చేశారు. ఈ ప్రత్యేక అసెంబ్లీ సమావేశాలకు ముందు ఉదయం పది గంటలకు సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన కేబినెట్ భేటీ జరగనుంది. ఈ సమావేశంలో బీసీ సబ్ కమిటీ కులగణన నివేదిక, ఎస్సీ వర్గీకరణపై ఏక సభ్య కమిషన్ నివేదికను కేబినెట్‌కు అందజేస్తారు. కుల గణన నివేదిక, ఎస్సీ వర్గీకరణపై చర్చించి మంత్రి మండలి నిర్ణయం తీసుకుంటుంది. క్యాబినెట్ సమావేశం అనంతరం 11 గంటలకు శాసనసభ, శాసనమండలి ప్రత్యేక సమావేశాలు ప్రారంభమవుతాయి. శాసనసభ, శాసనమండలిలో ఈ రెండు నివేదికలను ప్రవేశపెట్టి చర్చిస్తారు.

# అన్నపూర్ణ తెలంగాణను ఆత్మహత్యల తెలంగాణగా చేశారు:కెటిఆర్

ప్రజావినికిడి,(02 ఫిబ్రవరిహైదరాబాద్):



ఏడాది పాలనలోనే ఆకలిచావులు, ఆత్మహత్యల రాష్ట్రంగా తెలంగాణను కాంగ్రెస్ మార్చేసిందని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ఆరోపించారు. పదేళ్ల పాలనతో తెలంగాణను దేశానికే అన్నపూర్ణగా మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ నిలబెడితే దాన్ని నాశనం చేశారని మండిపడ్డారు. ఏడాదిలోనే అన్నపూర్ణ తెలంగాణను ఆత్మహత్యల తెలంగాణ మార్చేశారని కెటిఆర్ ఎక్స్ వేదికగా ధ్వజమెత్తారు.హైడ్రా, మూసీ ప్రక్షాళన పేరుతో రియల్ ఎస్టేట్ రంగాన్ని కుదేలు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రియల్ ఎస్టేట్ రంగంపై ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు పెట్టుబడులు పెట్టారని, కాంగ్రెస్ దెబ్బకు వారు విలవిల్లాడుతున్నారని ఆరోపించారు. పెట్టిన పెట్టుబడులు తిరిగి రాక, తెచ్చిన అప్పులు చెల్లించలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.పెట్టుబడిదారుల ఉసురు తీసుకుంటున్నారని కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో వ్యవసాయ రంగానికి చేయూతనిచ్చి రైతుల్లో కెసిఆర్ ఆత్మవిశ్వాసం నింపారని, వ్యవసాయ రంగానికి ఆయన వెన్నెముకగా నిలిచారని పేర్కొన్నారు. ఏడాది రేవంత్ రెడ్డి పాలనలో సాగునీళ్లు లేక, కరంటు రాక, పంటలు కొనుగోలు చేయక, రైతుభరోసా లేక, రుణమాఫీ గాక అన్నదాతలు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇది ప్రజాపాలన కాదు..ప్రజలను వేధించే పాలన%ా%జాగో తెలంగాణ జాగో అంటూ కెటిఆర్ ట్వీట్ చేశారు

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక

సోమవారం 3 ఫిబ్రవరి 2025

# ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి భారీ విరాళం..

**శివ పార్వతుల దేవాలయానికి 1,11,000/- రూపాయల విరాళం..**

**తొమ్మిది రేకుల గ్రామంలో శివ పార్వతుల కల్యాణ మంటప భూమి పూజ కార్యక్రమం..**

**భూమి పూజ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి..**





ప్రజావినికిడి,(షాద్ నగర్):
షాద్ నగర్ నియోజకవర్గం కేశంపేట మండలంలోని తొమ్మిది రేకుల గ్రామంలోవశివ పార్వతుల దేవాలయంలో కల్యాణ మంటప భూమి పూజ కార్యక్రమం నిర్వహిస్తున్నారు.ఈ కార్యక్రమానికి ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి ప్రత్యేక అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా దేవాలయ ఆహ్వాన కమిటీ ఎమ్మెల్సీని సాదరంగా ఆహ్వానించి సన్మానించారు. అనంతరం ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి వేద పురోహుతుల మంత్రోచ్చరణాల మధ్య భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి కళ్యాణ మండప నిర్మాణానికి ఒక లక్ష 11 వేల రూపాయల భారీ విరాళం ప్రకటించారు. విరాళాల దాతగా పేరు ఉన్న నాగర్ కుంట నవీన్ రెడ్డి విరాళం ఇచ్చినందుకు దేవాలయ కమిటీ, మరియు గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మాట్లాడుతూ,ఆ భగవంతునికి సేవ చేసుకునే అదృష్టం తనకు ఆ భగవంతుడే అవకాశం కల్పించడం పట్ల ఆ దేవ దేవునికి కృతజ్ఞతలు తెలియచేసారు.ఈ కార్యక్రమం లో తొమ్మిది రేకుల గ్రామ మాజీ సర్పంచ్ సావిత్రి బాలరాజ్ గౌడ్ మాజీ ఎంపీటీసీ యాదయ్య మాజీఉప సర్పంచ్ రాంరెడ్డి, బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు శేఖర్ పంతులు, పటాల క్రిష్ణ రెడ్డి,పంది నర్సిమా రెడ్డి,పోమాల్ పల్లి మాజీ సర్పంచ్ భూపాల్ రెడ్డి,కొత్తపేట్ సింగల్ విండో డైరెక్టర్ మధుసూదన్ గౌడ్ లింగంధన తెరాస నాయకులు తిరుపతి రెడ్డి, నాగిళ్ళ వెంకటేష్, నాగేళ్ల కృష్ణ మంగలి భాస్కర్ రాజశేఖర్, గోస్క నరసింహులు, మల్లేష్ ఆంజనేయులు, కిషోర్,నాగేల్ల రాములు,పురుషోత్తం, కృష్ణారెడ్డి,శేఖర్ గౌడ్, నరసింహారెడ్డి నరేందర్ రెడ్డి గోష్క ఆంజనేయులు, లాలమోని నరసింహలు,అనిల్, సతీయ్య గౌడ్, పోగుల మల్లేష్,కుమార్,శేఖర్, మురళి శరథం చేరే శ్రీను,యాదగిరి, శ్రీనివాస్ గౌడ్,నరేందర్ రెడ్డి,మల్లేష్,రాములు, రంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# హ్యూమానిటీ చారిటబుల్ ట్రస్ట్ వారిని అభినందించిన సామ రంగా రెడ్డి..

**కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ యాదవ్..**





ప్రజావినికిడి,(నాగోల్): ఆదివారం రోజు నాగోల్ డివిజన్ పరిధిలోని ఇంద్రప్రస్థ కాలనీ లో హ్యూమానిటీ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ %డ% ప్రెసిడెంట్ కాలం శెట్టి లయ ఆధ్వర్యంలో నిర్వహించిన స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్ కోసం ఉమెన్ ఎంపవర్మెంట్ టైలరింగ్ క్లాస్ సెర్మని కార్యక్రమం కి ముఖ్య అతిథులుగా రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షులు సామ రంగారెడ్డి అలాగే నాగోల్ డివిజన్ కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ యాదవ్ హాజరైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,మహిళలు అందరూ ఈ హ్యూమానిటీ చారిటబుల్ ట్రస్ట్ వారి ఫ్రీ టైలరింగ్ సెంటర్ ను అందరూ వినియోగించుకోవాలి అని అన్నారు.మహిళల జీవన ఉపాధి కోసం ఇది ఎంతగానో ఉపయోగపడుతుంది అని అన్నారు.అలాగే ఈ కార్యక్రమం నిర్వహిస్తున్న హ్యూమానిటీ చారిటబుల్ ట్రస్ట్ వారందరినీ కార్పొరేటర్ అభినందించారు.రాబోయే రోజుల్లో మా నుండి ఎలాంటి సహాయసహకారాలు కావాలి అన్న చేయడానికి సిద్ధంగా ఉన్నానని అన్నారు.అనంతరం లక్కీ డ్రా లో విజేతలకు కుట్టుమిషన్ లు అదేవిధంగా సర్టిఫికెట్ అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ వరకుమార్,జనరల్ సెక్రటరీ నీరజ,కోశాధికారి కాశీనాథం,కాలనీ జనరల్ సెక్రటరీ కాలంశెట్టి హరిబాబు, గోపాల్,ప్రేమ్ బాబు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర బడ్జెట్ చర్చకు కేంద్ర మంత్రులెందుకు

# మేము సిద్ధం.. మీరు మీ నాయకులతో సిద్ధమా..?

**కేంద్రం బడ్జెట్ దేశ ఆర్థిక రంగాన్ని పెంపొందిచేలా ప్రవేశపెట్టింది..**

**బడ్జెట్ లో దేశంలోని పేద మధ్యతరగతి ప్రజల అభివృద్ధి కీలకం..**

**వికసిత్ భారత్ లక్ష్యంగా కేంద్ర బడ్జెట్..**

**సీఎం షాద్ నగర్ కు రాకపోకలే కానీ అభివృద్ధి సంగతి ఏమైంది..?**

**రేవంత్ రెడ్డి ఇరు పార్టీ నాయకులకు తిట్టడమే కానీ స్థానిక సమస్యలపై ఏమైనా మాట్లాడారా..?**

**"నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి" బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు షాద్ నగర్ నియోజకవర్గం..**



ప్రజావినికిడి,(షాద్ నగర్):
కేంద్ర బడ్జెట్ పై స్థానిక శాసనసభ్యులు వీర్లపల్లి శంకర్ చేసిన వ్యాఖ్యాలను బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి విమర్శించారు.
కేంద్ర బడ్జెట్ పై చర్చకు కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి,బండి సంజయ్ స్థానిక పార్లమెంట్ సభ్యురాలు డీకే అరుణ అవసరం లేదని,పార్టీ కార్యకర్తలుగా బడ్జెట్ లో ప్రతీ అంశంపై మేము క్లారిటీ ఇస్తామని,కాంగ్రెస్ పార్టీ నాయకులతో ఎమ్మెల్యే సిద్ధమా..? అని ప్రశ్నించారు.
కేంద్ర బడ్జెట్ దేశ ప్రయోజనాలు, అన్నివర్గాల ప్రజల సమగ్రాభివృద్ధి కోసం రూపొందిస్తారని అన్నారు.
2025 బడ్జెట్ ముఖ్యంగా దేశ వ్యాప్తంగా అణగారిన వర్గాల ప్రజల అభివృద్ధి కోసం,వికసిత్ భారత్ లక్ష్యంగా ప్రవేశపెట్టారని అన్నారు.
కేంద్ర బడ్జెట్ లో రక్షణ రంగం,విద్యుత్ రంగం,పరిశ్రమల ఉత్పత్తి,దేశ ఆర్థిక రంగాలను పెంపొందించే విధంగా ఉందని అన్నారు.
కిసాన్ క్రెడిట్ కార్డు పరిమితిని పెంచనున్నామని, ప్రస్తుతం ?3 లక్షలుగా ఉన్న కిసాన్ క్రెడిట్ కార్డు(కెసిసి) పరిమితిని ?5 లక్షలకు పెంచనున్నామని, కిసాన్ క్రెడిట్ ద్వారా 7 కోట్ల మందికి పైగా రైతులు సులభంగా రుణాలు పొందగలుగుతారని అన్నారు.అదేవిదంగా 2025 సంవత్సరంలో ?75 వేల స్టాండర్డ్ డిడక్షన్ తో కలిపి ?12.75 లక్షల వరకు పన్ను లేకుండా మోడీ ప్రభుత్వం మధ్యతరగతి ప్రజలకు మద్దతుగా గా నిలుస్తుందని అన్నారు.రైతుల కోసం ప్రధానమంత్రి ధన ధాన్య యోజనను ప్రారంభించనున్నామనిఈ కార్యక్రమం కింద దేశంలోని 1.7 కోట్లకు పైగా రైతులకు మద్దతు లభిస్తుందని,వ్యవసాయ ఉత్పత్తి తక్కువగా ఉన్న 100 జిల్లాలను ఈ కార్యక్రమంలో భాగం చేయనున్నామని,గ్రామీణ ప్రాంతాల శ్రేయస్సు కోసం రాష్ట్రాలతో కలిసి విధానాలను రూపొందిస్తామని అన్నారు.మోడీ ప్రభుత్వం వికసిత్ భారత్ లక్ష్యంగా బడ్జెట్ ను ప్రవేశ పెట్టిందని,ముఖ్యంగా యువతకు మహిళలకు రైతులకు లాభం చేకూరుస్తున్నారని అన్నారు.
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి షాద్ నగర్ రాకపోకలే కానీ అభివృద్ధి సంగతి ఏమైందని అని అన్నారు.
లక్ష్మీదేవి పల్లి రిజర్వాయర్ ను నిర్మిస్తామని గత ప్రభుత్వం పలుమార్లు ప్రగల్బాలు పలికిందని,ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ నిర్మిస్తామని షాద్ నగర్ ప్రజలకు హామీ ఇచ్చి,అధికారంలోకి వచ్చి ఏడాది గడిచినా రిజర్వాయర్ ఊసే లేదని విమర్శించారు.
బిజెపి ఆధ్వర్యంలో రేవంత్ రెడ్డి కి స్థానిక సమస్యలపై అదేవిదంగా లక్ష్మీదేవి రిజర్వాయర్ నిర్మించాలని బహిరంగ లేఖను ఇస్తే,నిర్మిస్తారా లేదా ప్రజలకు ఇంకా స్పష్టత ఇవ్వలేదని అన్నారు.రేవంత్ రెడ్డి ని ఇరు పార్టీ నాయకులను తిట్టడం తప్ప స్థానిక సమస్యలపై,అభివృద్ధి గురించి ఏమైనా మాట్లాడారా..? అని ప్రశ్నించారు.కాంగ్రెస్ పార్టీ నాయకులకు కేంద్ర బడ్జెట్ ను విమర్శించే నైతిక హక్కు లేదని అన్నారు.

# ఎంఎస్ఎన్ పరిశ్రమలో స్థానిక యువతకే పెద్ద పీట..

**యువతలో సాంకేతిక నైపుణ్యం పెంచేందుకు శిక్షణ కేంద్రాలు..**

**షాద్ నగర్ అభివృద్ధికి కృషి చేస్తా..**

**పారిశ్రామికవేత్త, కాంగ్రెస్ పార్టీ నాయకుడు మన్నె జీవన్ రెడ్డి..**



ప్రజావినికిడి,(షాద్ నగర్):
షాద్ నగర్ నియోజకవర్గంలోని ఎంఎస్ ఎన్ పరిశ్రమలలో స్థానిక యువతకు పెద్దపీట వేసి ఉపాధి అవకాశాలు కల్పిస్తామని పారిశ్రామికవేత్త, కాంగ్రెస్ నాయకుడు మన్నె జీవన్ రెడ్డి అన్నారు.స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఆదివారం నిర్వహించినవిలేకరుల సమావేశంలో షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్,తో కలిసి ఆయన మాట్లాడారు. షాద్ నగర్ నియోజకవర్గం ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో ఉన్నా, రంగారెడ్డి జిల్లాలో ఉన్నా నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తానని అన్నారు. స్థానిక ఎం ఎస్ ఎన్ పరిశ్రమలలో యువతకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు కల్పిస్తామని,అందుకు సరిపోయిన సాంకేతిక, నైపుణ్య శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేసి వారికి శిక్షణ ఇస్తామని తెలిపారు. షాద్ నగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే శంకర్ ఆధ్వర్యంలో అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని జీవన్ రెడ్డి అన్నారు.ఈ విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నా క్యారెక్టర్ అసాసినేషన్ చేస్తే ఊరుకునే ప్రసక్తే లేదు

**కాంగ్రెస్ ఎమ్మెల్యేల సమావేశంపై స్పందించిన కాంగ్రెస్ ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి.**



ప్రజావినికిడి,(జడ్చర్ల):ఎమ్మెల్యేల సమావేశం నిజమే..మేమేం రహస్యంగా భేటీ కాలేదుమేము మా ఇష్యూస్ మాట్లాడుకున్నాం అంతే దీపాదాస్ మున్షిని, రేవంత్ రెడ్డిని కలిసి అన్ని వివరాలు చెప్తానేను ఏ ఫైల్ రెవెన్యూ మంత్రి పొంగులేటి దగ్గర పెట్టలేదు..ఏ ఫైల్ అనేది మల్లు రవి, పొంగులేటి చెప్పాలి.మేము ఇలాంటి బ్రోకర్ దందాలు చేసే వాళ్ళము కాదు..అని జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి అన్నారు.

# హ్యూమన్ రైట్స్ ఆర్గనైజేషన్ రెండో వార్షికోత్సవ వేడుకలు



ప్రజావినికిడి, (ముషీరాబాద్):
హ్యూమన్ రైట్స్ ఆర్గనైజేషన్ ఆల్ ఇండియా హైదరాబాద్ జిల్లా ఆధ్వర్యంలో రెండో వార్షికోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా నేషనల్ బోర్డు కమిటీ మెంబర్ అండ్ తెలంగాణ స్టేట్ ప్రెసిడెంట్ ఉమెన్ వింగ్ శ్రీలత,నేషనల్ బోర్డు కమిటీ మెంబర్ అండ్ తెలంగాణ స్టేట్ చీఫ్ సెక్రటరీ రవీందర్ చేతుల మీదుగా హ్యూమన్ రైట్స్ ఆర్గనైజేషన్ ఆల్ ఇండియా హైదరాబాద్ జిల్లాకు జీ.సంతోష్ కుమార్ ను వైస్ ప్రెసిడెంట్ గా నియమించి సత్కారం చేశారు.అదే విధంగా హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడుగా ముక్క కృష్ణ,ఖైరతాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం ప్రధాన కార్యదర్శిగా నరసాపురం శ్రీనివాస్ చారి,బండ్లగూడ మండల ప్రధాన కార్యదర్శిగా జమల్పూర్ బాల ప్రసాద్ గా నియమించి వారిని సత్కరించారు.

# ఘనంగా నాదర్గుల్ విశ్వబ్రాహ్మణ సంఘం 6వ వార్షికోత్సవం



**ప్రజావినికిడి, (మహేశ్వరం):ఫిబ్రవరి 2,** బడంగ్పేట్ కార్పొరేషన్ నాదర్గుల్ తోట జంగారెడ్డి గార్డెన్లో ఏర్పాటుచేసిన నాదర్గుల్ విశ్వబ్రాహ్మణ సంఘం ఆరవ వార్షికోత్సవం సంఘ వ్యవస్థాపకులు వేముల కొండ జంగా చారి,గన్నోజు రాజు చారి,అధ్యక్షుడు ప్రశాంత్ కుమార్ చారి, ఉపాధ్యక్షుడు నరేష్ చారి,కోశాధికారి పులియోజు వెంకటాచారి,నాదర్గుల్ సంఘ సభ్యులందరి సహకారంతో వార్షికోత్సవం ఘనంగా చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక ఎమ్మెల్యే మాజీ మంత్రివర్యులు సబితా ఇంద్రారెడ్డి,మహేశ్వరం నియోజకవర్గం బిజెపి కాంటెస్ట్ ఎమ్మెల్యే రాష్ట్ర నాయకులు అందెల శ్రీరాములు యాదవ్,కార్పొరేషన్ మాజీ మేయర్ టిపిసిసి కార్యవర్గ సభ్యురాలు చిగురింతా పారిజాత నరసింహ రెడ్డి,మాజీ కార్పొరేటర్ మీర్పేట్ బిజెపి అధ్యక్షుడు పసునూరి బిక్షపతి చారి,బడంగ్పేట్ మీర్పేట్ మాజీ కార్పొరేటర్లు వివిధ పార్టీల అధ్యక్షులు మాజీ ప్రజా ప్రతినిధులు విశ్వబ్రాహ్మణ సంఘం సభ్యులు మహిళలు చిన్నారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.. ఈ కార్యక్రమాన్ని విదేశించి కార్పొరేటర్ బిక్షపతి చారి ప్రజా ప్రతినిధిలకు విశ్వబ్రాహ్మణ ఎదుర్కొంటున్న సమస్యలపై వారికి గుర్తుకు చేయడం జరిగింది.విశ్వబ్రాహ్మణులకు 50 ఏళ్ల కే పింఛన్లు ఇవ్వాలని ప్రభుత్వం విశ్వబ్రాహ్మణులకు 500 కోట్లతో విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ ఏర్పాటు చేసి పాలకమండలిని నియమించాలని. విశ్వబ్రాహ్మణుల షాపులకు ఫ్రీ కరెంటు ఇవ్వాలని అదేవిధంగా ఫారెస్ట్ అధికారులతో మాట్లాడి స్థిర పరిశ్రమకు వ్యవసాయ పరిశ్రమకు పరికరాలను తయారు చేసే కొన్ని చెట్లను పర్మిషన్లు అవసరం లేదని ఫారెస్ట్ ఆఫీసర్లు వాటి విషయాల్లో దూరంగా ఉండాలని. గోల్డ్ షాప్ల పైన దొంగ బంగారం అని నిజ నిజాలు పోలీసు లు తెలుసుకొని వ్యవహరించలని ఈ సందర్భంగా అన్నారు.

# నవ్య గ్రామర్ స్కూల్లో పూర్వ విద్యార్థుల సమ్మేళనం




ప్రజావినికిడి,(అంబర్ పేట్):
హైదరాబాద్ అంబర్ పేట నవ్య గ్రామర్ స్కూల్లో 2011 ఎస్ఎస్సి బ్యాచ్ పూర్వ విద్యార్థులు సమ్మేళన కార్యక్రమాన్ని ఘనంగా జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు హాజరై వారి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. పాఠశాలలోని అన్ని తరగతులను తిరిగి విద్యార్థులు గత జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ నవ్య గ్రామర్ స్కూల్లో చదువుకున్న విద్యార్థులు వివిధ రంగాలలో నిష్ణాతులై రాణించారని కొనియాడారు. అంతేకాకుండా గత చదువుకున్న సమయాలలో టీచర్లు చెప్పిన పాఠాలు, ప్రిన్సిపల్ చెప్పిన సూచనలను పాటించి విద్యార్థులు అధిగమించినందుకు అభినందనలు వ్యక్తం చేశారు.ప్రతి ఒక్కరూ చదువుకున్న పాఠశాలను మరవకూడదని హితవు పలికారు. విద్యార్థులు అభివృద్ధి చెందినప్పుడే పాఠశాలకు మరుపురాని పేరు వస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు, నేటి విద్యార్థులు తదితరులు పాల్గొని సంబురాలను జరుపుకున్నారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# చెరువుల పరిధిలో
# అక్రమ నిర్మాణాల జోరు..





**చౌదర్ గూడలో బొల్లెవాని చెరువు అంచున భారీ అక్రమ నిర్మాణం..**

**చెరువుకు పొంచి ఉన్న ముప్పు**

**తమకేమీ తెలియనట్టుగా అధికారుల వ్యవహార శైలి..**

**మరోపక్క హైడ్రా కమిషనర్ రంగనాథన్ చెరువులపై చెరువులు అంచులు ఎలాంటి అక్రమ నిర్మాణాలు చేపట్టిన కూల్చివేస్తామని ఆదేశాలు జారీ చేసిన ఎలాంటి ప్రయోజనం లేదు**

**111జీవో నిబంధనలకు తూట్లు**

**పట్టించుకోని అధికారులు**

**పంచాయతీ అధికారుల కనుసైగలో దర్జాగా అక్రమ నిర్మాణం..**

ప్రజావినికిడి (శంషాబాద్):
చౌదర్ గూడలోని బొల్లెవాని చెరువు అంచున సికింద్రాబాద్ కుచెందిన డాక్టర్ స్థానిక రాజకీయ నాయకులతో కలసి ఎలాంటి అనుమతులు లేకుండా111 జీవో లో భారీ అక్రమ నిర్మాణం చేపట్టడం దుర్మార్గమని చౌదర్ గూడా రైతాంగం తెలిపారు.మరోపక్క హైడ్రా కమిషనర్ రంగనాథ్ చెరువు కుంటలు ఆక్రమిస్తే కూల్చివేతలు చేసి క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరికలు జారీ చేసిన ఇక్కడ ఇవేవీ పట్టనట్టుగా బహుళ వంతస్తుల భవనలు నిర్మించడంలో స్థానిక అధికారుల నిర్లక్ష్యానికి అద్దం పట్టినట్లు కనిపిస్తుందని గ్రామ ప్రజలు,చెరువుపై ఆధారపడి బ్రతికే అల్పజీవులు హెచ్చరిస్తున్నారు.చెరువులు కుంటలు కాపాడాలని ప్రభుత్వము ఒక వైపు పెద్దఎత్తున కార్యక్రమాలు నిర్వహిస్తుంటే వాటితో మాకేం పని అంటూ కొంతమంది,పంచాయతీ, ఎంపీవో,తాసిల్దార్,ఇరిగేషన్ అధికారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు.111జీవో నిబంధనలకు విరుద్ధంగా జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై చౌదర్ గూడా గ్రామ పంచాయతీ,మండల అధికారులు చర్యలు తీసుకోకుండా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం పలు అనుమానాలకు తావిస్తున్నదన్నారు.ఈ అక్రమ నిర్మాణం వల్ల హెచ్చరించారు.బొల్లెవాని చెరువు ఉనికికే ప్రమాదం ఏర్పడుతుందని గ్రామ ప్రజలు హెచ్చరించారు.శంషాబాద్ మండల పరిధిలోని చౌదర్ గూడ రెవెన్యూలో బొల్లెవాని చెరువు విస్తరించి ఉన్నది.ఈ చెరువు ఎఫ్ టిఎల్,బఫర్ జోన్ సమీపంలో 500 మీటర్ల దూరంలో ఉన్న 111జీవో పరిధిలోకి వచ్చిన తమకేమీ పట్టనట్లుగా గత ఆరు నెలల నుంచి పెద్ద ఎత్తున బహుళహంతస్తు అక్రమ నిర్మాణం జరుగుతున్నదని గ్రామస్తులు తెలిపారు.అక్రమ నిర్మాణం వల్ల చెరువు ఉనికికే ప్రమాదం పొంచి ఉందని పొంచి ఉందని గ్రామ రైతులు డిమాండ్ చేశారు.అయిప్పటికీ స్థానిక పంచాయతీ కార్యదర్శి అక్రమ నిర్మాణాన్ని ఆపడానికి ఎలాంటి ప్రయత్నం చేయక పొగ చెరువుకు 500 మీటర్ల దూరం ఉందని కాకమ్మ కబుర్లు చెప్పడం విడ్డూరంగా ఉందని గ్రామ రైతులు ఆరోపిస్తున్నారు.అక్రమ నిర్మాణం వల్ల చెరువుపై ఆధారపడి జీవించే కొన్ని జాతులకు జీవనోపాధి కోల్పోవడం జరుగుతుందని అన్నారు.చెరువు అంచున బహుళ అంతస్తుల భవనం పూర్తయితే చెరువుకు భారీ స్థాయిలో ముప్పు పొంచి ఉందని చెరువు అంచున సుమారు 1000 గజాల విస్తీర్ణంలో భారీ నిర్మాణం జరుగుతుంటే దాన్ని ఆపడానికి ఎలాంటి ప్రయత్నాలు చేయడం లేదని చెరువు పై ఆధారపడి జీవించే రైతులు ఆరోపించారు.సికింద్రాబాద్ చెందిన ఓ డాక్టర్ బహుళ అంతస్తు భవనం నిర్మించడానికి ముఖ్య కారకులని చౌదర్ గూడ గ్రామ ప్రజలు,రైతులు,చెరువు పై ఆధారపడి బతికె అల్ప జీవులు అక్రమ నిర్మాణాన్ని వెంటనే ఆపాలని హెచ్చరిస్తున్నారు.చెరువు అంచున భారీ అక్రమ నిర్మాణం111జీవో లో నిబంధనలకు వ్యతిరేకంగా ఏలాంటి అనుమతులు లేకుండా జరుగుతుంటే,శంషాబాద్ మండల ఇరిగేషన్,తహసిల్దార్ అధికారులు..చెరువు ఉపరితలంపై అక్రమ నిర్మాణాలు అడ్డుకోవాలని పంచాయతీ అధికారికి స్థానికులు వివిధ రూపాల్లో ఫిర్యాదు చేసినప్పటికీ పట్టించుకున్న దాఖలాలు లేవు అని రైతుల ఆరోపించారు.నిర్మాణం పూర్తయితే అంతే సంగతి అక్కడ నిర్మాణం పూర్తయితే చెరువు సంగతి అంతేనని ఇక చెరువుందనే ఆలోచన మానుకోవాల్సి వస్తుందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.నిర్మాణం పూర్తయిన తర్వాత అక్కడ విందులు,వినోదాలు జరిగి వెలువడే మురుగు,ప్లాస్టిక్ వ్యర్థాలు నేరుగా చెరువులోకి వెళ్లడం తప్ప మరో ప్రత్యామ్నాయం లేదు.దీంతో అక్కడ స్థానిక రైతులు,మత్స్యకారుల జీవనం అగమ్యగోచరంగా తయారవుతుంది.కొంతమంది అధికారులు ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘించి అక్రమార్కులకు వత్తాసు పలకడం వల్ల చెరువుల పరిధిలో అక్రమ నిర్మాణంలో జోరు అందుకుంది.ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి భారీ అక్రమ నిర్మాణాలపై దృష్టి సారించాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# హెబ్రోను చర్చి పైన అక్రమ దాడి చేస్తున్న
# క్రిమినల్ రాగి వీరాచారి పై చర్య తీసుకోండి..

**సీఎం రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేసిన ఆల్ ఇండిపెండెంట్ చర్చెస్ ప్రెసిడెంట్ డా.వై మోహన్ బాబు**



ప్రజావినికిడి,(02 ఫిబ్రవరిహైదరాబాద్):
ది హెబ్రోన్ సొసైటీ ఆఫ్ ఇండిజినస్ చర్చ్ ఆఫ్ ఇండియా ఉనికి చర్చిపై దానికి ఉన్న హక్కులను కోర్టులు తిరస్కరించాయి అయినప్పటికీ రాగి వీరాచారి అతని తనయుడు రాగి రవికాంత్ ఆగడాలు మితిమీరి పోయాయని,చర్చి ఆస్తులను స్వాధీనం చేసుకోవాలని చూస్తూ చర్చి పాస్టర్లను భక్తులను భయభ్రాంతులకు గురి చేస్తున్న రాగి వీరాచారిని ప్రభుత్వం అదుపులోకి తీసుకొని తగిన శిక్ష విధించాలని ఇండిపెండెంట్ చర్చిల అధ్యక్షుడు డా.వై. మోహన్ బాబు, రెవరెండ్ భాస్కరాయ, సి ఎస్ ఐ చర్చి,బిషప్ జాన్ గొల్లపల్లి,పో, యు పి ఎఫ్ కార్యదర్శి రెవరెండ్ ప్రసాద్ చౌదరి,రెవరెండ్ జోనాథన్ ఎడ్వర్డ్స్,ఫ్రీ మెథడిస్ట్ చర్చి, రెవరెండ్ డాక్టర్ గెరా ఐజాక్,బ్రో.జాన్ స్టీవర్ట్ తదితరులు ఆరోపించారు.క్రిమినల్ రాగి వీరాచారి చర్చిపై దాడి చేశాడు.నకిలీ సమాజం ట్రస్ట్ ఏర్పాటుచేసిన నేరస్థుడు రాగి వీరాచారి తన కుమారుడు రాగి రవికాంత్‌తో కలిసి 100 మందికి పైగా గూండాలు హిజ్రాలతో సహా వచ్చి మనుగడలో ఉన్న పాస్టర్లను తొలగించి, కొట్టి దాడి చేశాడు. హెబ్రాన్ చర్చి కాంపౌండ్ గేట్లను రాగి వీరాచారి లాక్ చేశాడు. స్థానిక చర్చికి వెళ్లేవారిని ఈ తప్పుడు సొసైటీ ట్రస్ట్ గ్రూపులు నిరంతరం వేధిస్తున్నాయి. చట్టపరమైన అనుమతి లేదు.ఈ గ్రూపులకు హెబ్రోను చర్చి వ్యవహారాలను నిర్వహించడానికి చట్టపరమైన అనుమతి,హోదా లేదని వారు మీడియాకు వివరించారు.కోర్టులు ది హెబ్రాన్ సొసైటీ ఆఫ్ ఇండిజీనస్ చర్చ్ ఆఫ్ ఇండియా ఉనికి హక్కులను తిరస్కరించాయి. గ్రూపులు మధ్యంతర ఉత్తర్వులు పొందడానికి చర్చిని నియంత్రించడానికి నకిలీ పత్రాలను వీళ్ళు ఉపయోగిస్తున్నారని ఆరోపించారు.చర్చి సభ్యులు చర్చి కార్యకలాపాల్లో పాల్గొనకుండా పరిమితం చేయబడ్డారు. అదేవిధంగా గత 24 సంవత్సరాలుగా చర్చి కానుకలన్నింటినీ దోచుకున్నారు,దీని విలువ దాదాపు 150-200 కోట్లు ఉంటుందని తెలిపారు. నిర్వాహకులమని నటిస్తూ దుండగుల బృందం చర్చిని తమ ఆధీనంలోకి తీసుకుంది.మహిళా చర్చి సభ్యులు వేధింపులు బెదిరింపులను ఎదుర్కొంటున్నారు. మహిళలు యువతతో సహా చర్చికి వెళ్లేవారు ఈవ్-టీజింగ్‌ను ఎదుర్కొంటున్నారు. ఈ సమూహాలు చర్చి ప్రాంగణంలో చట్టవిరుద్ధ కార్యకలాపాలలో పాల్గొంటూ అరాచకం సృష్టిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.పాలక ప్రభుత్వాలకు చెందిన కొందరు రాజకీయ పెద్దలు చర్చిని దాని మూలాల నుండి దోచుకోవడానికి ఈ క్రిమినల్ ఆపరేషన్‌లో చేరారరని క్రైస్తవేతర రాజకీయ జోక్యాల అమలులో భాగంగా, ఎఫ్ సి ఎస్ పీటర్ క్రిమినల్ వీరా చారితో చేతులు కలిపారు.ఈ భారీ ఈ విషయాన్ని పరిష్కరించడానికి రెవెన్యూ హెడ్‌లతో లింక్‌లను అభివృద్ధి చేస్తున్నారు,కోట్ల రూపాయలను అందజేస్తున్నారు. తెలంగాణలోని హెబ్రోను దాని అనుబంధ చర్చిని పూర్తిగా స్వాధీనం చేసుకోవడానికి చేస్తున్న దుష్ట ప్రయత్నాల నుంచి ప్రభుత్వం కాపాడాలని,సీఎం రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు.

# అంగరంగ వైభవంగా శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయం వార్షిక బ్రహ్మోత్సవాలు..





**ప్రజావినికిడి (వనస్థలిపురం):** వనస్థలిపురం డివిజన్ పరిధి మారుతి నగర్ కాలనీలోని శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయం వార్షిక బ్రహ్మోత్సవాలు శనివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా బ్రహ్మశ్రీ సద్గురు పశర్లపాటి శ్రీనివాస బంగారయ్య శర్మచే ఆధ్యాత్మిక ప్రవచన కార్యక్రమం నిర్వహించారు. వార్షికోత్సవంలో భాగంగా స్వామి వారి ఊరేగింపు వేడుకలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ అధ్యక్షుడు క్రాంతి కిరణ్,ట్రెజరర్ డి. శ్రీనివాస్,మెంబర్లు రవి కిరణ్ సింగ్, చిదంబరం,కుమార్, వెంకట్ రెడ్డి,ఆలయ కమిటీ సభ్యులు, స్థానికులు,పరిసర ప్రాంతాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.
ఆటాడుకొండి..

# అద్భుతాలు సాధించండి..

**షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే వై.అంజయ్య యాదవ్..**

**ఆగిర్యాలలో ముగిసిన క్రికెట్ టోర్నమెంట్..**




ప్రజావినికిడి,(షాద్ నగర్):
క్రీడాకారులు చక్కగా ఆటలాడి అద్భుతాలు సాధించాలని,దేశానికి మంచి పేరు సంపాదించి పెట్టాలని మాజీ ఎమ్మెల్యే వై.అంజయ్య యాదవ్ అన్నారు.కొందుర్గు మండలం ఆగిర్యాల గ్రామంలో జరిగిన క్రికెట్ టోర్నమెంట్ ముగింపు ఉత్సవంలో ఆయన పాల్గొన్నారు.గత పది రోజులుగా కొందుర్గు మండలం ఆగిరాల గ్రామంలో జరుగుతున్న క్రికెట్ టోర్నమెంట్ ఈరోజు తో ముగిసింది ఈ ఒక్క టోర్నమెంట్లో పరిసర ప్రాంతాల క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. టోర్నమెంట్ లో గెలుపొందిన వారికి మొదటి బహుమతిగా రూపాయలు 30,000 మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ అందించారు. అంతేకాకుండా స్థానిక మండల నాయకులతో కలిసి మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ ఫైనల్ మ్యాచ్ ను తిలకించారు. అనంతరం విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు.నగదు కూడా అందజేశారు. ఆటలో గెలుపోటములు సహజమనిఓడినవారు కృంగిపోకుండా గెలిచినవారు పొంగిపోకుండా జీవితంలో ఇంకా నేర్చుకుంటూ ఉన్నత స్థాయికి ఎదగాలని తమ యొక్క ఊరికి, తల్లిదండ్రులకు పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ మన్నే కవిత నారాయణ, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ నటరాజ్, నాయకులు రామకృష్ణ, గోవిందు,అబ్దుల్ కలాం,భీమయ్య, శేఖర్,ప్రేమ్,లింగం గౌడ్,బడికల మహేష్, శేఖర్,జమాల్ ఖాన్, వెంకటేష్ యాదవ్, విజయ్,వెంకటేష్ తదితరులు,గ్రామస్థులు,క్రీడాకారులు పాల్గొన్నారు.

# శంషాబాద్ మల్లికార్జున స్వామివారిని దర్శించుకున్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్..





ప్రజావినికిడి,(శంషాబాద్):ఆదివారం రోజు శంషాబాద్ పట్టణంలోని శ్రీ శ్రీ కొమురవెల్లి మల్లికార్జున స్వామివారి ఆలయంలో జరిగిన కల్యాణోత్సవంలో పాల్గొన్న మన ప్రియతమఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్ అలాగే ఈ జాతరలో పాల్గొన్న పెద్దలు ఎక్స్ సర్పంచ్ గణేష్ గుప్తా,మున్సిపల్ ఎక్స్ ఛైర్మెన్ సుష్మ మహేందర్ రెడ్డి ఏ యంసి ఎక్స్ ఛైర్మెన్ దూడల వెంకటేష్ గౌడ్,చంద్ర రెడ్డి,నీరటీ రాజు,పార్టీ ప్రెసిడెంట్ సంజయ్ యాదవ్ ఎక్స్ కౌన్సిలర్ మేకల వెంకటేష్,నందు,సుధాకర్ గౌడ్,సురేష్,వేమ గౌడ్,జ్ఞానేశ్వర్ యాదవ్,నగేష్ యాదవ్,శ్రీధర్ యాదవ్,కిరణ్ యాదవ్ భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District - 500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State.
Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613

# ఢిల్లీలో బీజేపీదే అధికారం



**న్యూఢిల్లీ:** ఢిల్లీలో త్వరలో కొత్త వసంతం రాబోతున్నదని ప్రధాని నరేంద్రమోదీ అన్నారు. ఈసారి ఢిల్లీలో బీజేపీదే అధికారమని ఆయన చెప్పారు. ఫిబ్రవరి 8న బీజేపీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని, మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళల ఖాతాల్లో రూ.2,500 చొప్పున పడుతాయని హామీ ఇచ్చారు. ఆర్కే పురం ఎన్నికల ప్రచార సభలో పాల్గొన్న ప్రధాని మోదీ.. ఆప్ ప్రభుత్వం అసత్యాలు ప్రచారం చేస్తోందని విమర్శించారు. తాము అధికారంలోకి వచ్చిన తర్వాత ఢిల్లీలో ఏ ఒక్క గుడిసెను తొలగించబోమని, సంక్షేమ పథకాలను రద్దు చేయబోమని, అన్ని సంక్షేమ పథకాలను కొనసాగిస్తామని ప్రధాని స్పష్టంచేశారు. ఆరోగ్య రంగంలోనూ 'ఆపద' ప్రభుత్వం అవినీతికి పాల్పడిందని, ప్రజలను దోచుకున్నవారు తిరిగి ఇచ్చేయాల్సి ఉంటుందని హెచ్చరించారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత నెహ్రూ హయాంలో రూ.12 లక్షల ఆదాయం ఉంటే నాల్గో వంతు వేతనాన్ని ప్రభుత్వం ట్యాక్స్ రూపంలో వెనక్కి తీసుకునేదని, ఇందిర హయాంలో అయితే రూ.12లక్షల ఆదాయంపై దాదాపు రూ.10 లక్షలు ట్యాక్స్ రూపంలో పోయేవని ఆయన గుర్తుచేశారు.

పదిపన్నేండేళ్లకు ముందు కాంగ్రెస్ ప్రభుత్వంలో రూ.12 లక్షలు సంపాదిస్తే రూ.2.60 లక్షలు ట్యాక్స్ రూపంలో ఇవ్వాల్సి వచ్చేదని, బీజేపీ తాజా బడ్జెట్ తర్వాత ఏడాదికి రూ.12 లక్షలు సంపాదించేవారు కూడా ఒక్క రూపాయి పన్ను కట్టాల్సిన అవసరం లేదని ప్రధాని చెప్పారు. సోమవారం వసంత పంచమి వస్తోందని, ఆ తర్వాత వాతావరణంలో మార్పు ప్రారంభమవుతుందని అన్నారు. ఫిబ్రవరి 5న ఢిల్లీలో అభివృద్ధికి సంబంధించిన కొత్త వసంతం రానుందని చెప్పారు. ఢిల్లీలో ఓటింగ్‌కు ముందే చీపురు పుల్లలు ఒక్కొక్కటి ఊడిపోతున్నాయని, ఆప్ నాయకులు ఆ పార్టీని వదిలి వెళ్తున్నారని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ విజయం సాధిస్తే ఢిల్లీలోని ఒక్క మురికివాడను కూడా కూల్చమని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ భరోసా ఇచ్చారు. బీజేపీ అధికారంలోకి వస్తే మురికివాడలను లక్ష్యంగా చేసుకుందంటూ ఆమ్ ఆద్మీ పార్టీ చీఫ్ అరవింద్ కేజ్రీవాల్ చేసిన ఆరోపణలను ప్రధాని కొట్టివేశారు. ఒక్క మురికివాడను కూడా తాము కూల్చే ప్రసక్తి లేదన్నారు. ఆప్ తమ ప్రకటనతో ప్రజలను తప్పుదారి పట్టిస్తోందని, తాము ప్రచారం కోసం ప్రకటనలు చేయమని, చేసిన వాగ్దానాలను నిలబెట్టుకునేందుకు బడ్జెట్‌లో వెసులుబాట్లు కల్పిస్తామని ఢిల్లీలోని ఆర్కే పురంలో ఆదివారంనాడు జరిగిన ర్యాలీలో మోదీ పేర్కొన్నారు.

**పథకాలన్నీ కొనసాగిస్తాం**

అమలులో ఉన్న ప్రజాసంక్షేమ పథకాలన్నింటికీ తాము కొనసాగిస్తామని ఢిల్లీ ప్రజలకు మోదీ భరోసా ఇచ్చారు. ప్రజాప్రయోజనాలకే తాము పెద్దపీట వేస్తామని, ప్రజలకు ప్రయోజనం చేకూర్చే ఏ పథకాన్ని కూడా అధికారంలోకి వచ్చిన తర్వాత ఆపేసే ప్రసక్తి ఉండదని చెప్పారు. పూర్వాంచల్, బిహారీ కమ్యూనిటీల నుంచి తనకు పెద్ద సంఖ్యలో మెసేజ్‌లు వచ్చినట్టు చెప్పారు. "వారి మనోభావాలను నేను అర్థం చేసుకోగలను. నేను కూడా పూర్వాంచల్ ఎంపీనే. కోవిడ్ సమయంలో వారి పట్ల కొన్ని పార్టీలు అనుచితంగా వ్యవహరించాయి. ఢిల్లీలోని బలవంతంగా పంపేశారు. కానీ బీజేపీ ప్రభుత్వం పూర్వాంచల్, బీహార్ ప్రజలకు ఎప్పుడూ బాసటగా ఉంటుంది" అని అన్నారు.

**స్థానిక రైతులకు మేలు చేసేందుకు మఖానా బోర్డ్**

బీహార్ కోసం ఎన్డీయే చేస్తున్న ప్రయత్నాలను మోదీ వివరిస్తూ, మఖానా బోర్డు ఏర్పాటు వల్ల స్థానిక రైతులకు, ముఖ్యంగా మఖానా సేద్యంలో ఉన్న దళిత కుటుంబాలకు మేలు జరుగుతుందని అన్నారు. దళిత కుటుంబాలకు మేలు చేసే పని ఎప్పుడూ తలపెట్టినప్పుడుల్లా కొందరు వ్యక్తులు తనను పరిహసిస్తుంటారని చెప్పారు.

**మహిళలందరికీ రక్షణ కవచం**

దేశంలోని తల్లులు, ఆడకూతుళ్లందరికీ మోదీ రక్షణ కవచంగా ఉంటారని ప్రధాని చెప్పారు. మూడోసారి దేశానికి తాను సేవలందిస్తున్నానంటే దేశంలోని మహిళల ఆశీర్వాదమే కారణమని అన్నారు. మోదీ ఇచ్చే ప్రతి హామీలోనూ మహిళలకు కీలక భూమిక ఉంటుందని స్పష్టంచేశారు.

**అవినీతిలో దెందూదొందే**

కాంగ్రెస్, ఆప్ పార్టీల అవినీతిపై మోదీ విమర్శలు గుప్పించారు. క్రీడల అభివృద్ధి పేరుతో రెండు పార్టీలు ఢిల్లీ యువతను వంచించాయని ఆరోపించారు. సీడబ్ల్యూజీ స్కామ్‌తో కాంగ్రెస్‌పై పడిన మచ్చ చెరిగిపోదని, స్పోర్ట్ యూనివర్శిటీ ముసుగులో ఢిల్లీ యువత భవిష్యత్తుతో ఆప్‌దా పార్టీ ఆడుకుందని విమర్శించారు. ఇవాల్టి యంగ్ ఇండియా బీజేపీని బలంగా నమ్ముతూ మద్దతిస్తోందని స్పష్టం చేశారు.

**బడ్జెట్‌లో మధ్యతరగతికి స్నేహహస్తం**

ఆర్థిక మంత్రి ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్‌పై ప్రధానమంత్రి ప్రశంసలు కురిపించారు. ఇది "మధ్యతరగతి వర్గాల మైత్రీ బడ్జెట్" అని, "ప్రజా బడ్జెట్" అని అన్నారు. మధ్యతరగతి వర్గాన్ని గౌరవించి, నిజాయితీగా పన్నులు చెల్లించే వారికి రివార్డులు ఇచ్చే పార్టీ బీజేపీ అని చెప్పారు. కొత్త బడ్జెట్‌తో మధ్యతరగతి ప్రజలకు రోజువారీ అవసరాలు, కొనుగోళ్ల సులభతరమవుతాయని అన్నారు.

**నెహ్రూ, ఇందిరపై చురకలు**

ప్రజలు సంపాదించుకునే దానిపై మాజీ ప్రధానులు జహహర్‌లాల్ నెహ్రూ, ఇందిరాగాంధీ భారీగా పన్నులు వడ్డించే వారని, కానీ తమ ప్రభుత్వం పన్నుభారాన్ని సులభతరం చేసి మధ్యతరగతి వర్గానికి ఉపశమనం కలిగించిందని వివరించారు. నెహ్రూ హయాంలో ఒక వ్యక్తి రూ.12 లక్షలు సంపాదిస్తే నాలుగోవంతు పన్ను రూపంలో వెళ్లిపోయేదని, ఇప్పుడు ఇందిరాగాంధీ ప్రభుత్వం ఉంటే రూ.12 లక్షలకు సుమారు రూ.10 లక్షలు టాక్సుల్లోకి వెళ్లిపోయేవని చెప్పారు. కాంగ్రెస్ హయాంలో రూ.12 లక్షల ఆదాయం అంటే రూ.2.6 లక్షలు పన్నుగా చెల్లించాల్సి వచ్చేదని, కేంద్రం ప్రవేశపెట్టిన తాజా బడ్జెట్‌తో రూ.12 లక్షల ఆదాయం సంపాదించే వారు పన్ను కట్టనవసరం లేదని (జీరో టాక్స్) వివరించారు.

**కార్యకర్తలకు దిశానిర్దేశం**

ఫిబ్రవరి 5వ తేదీ ఎంతో దూరంలో లేదని, బీజేపీ కార్యకర్తలు, శ్రేయాభిలాషులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని ప్రతి కుటుంబాన్ని, ఓటరును కలుసుకుని మోదీ అభినందనలు, శాల్యూటేషన్‌ను వారికి చేరవేయాలని ప్రధాని దిశానిర్దేశం చేశారు. ఢిల్లీని ఆప్‌దా ప్రభుత్వం నుంచి విముక్తి చెప్పాలని కార్యకర్తలందరినీ కోరుతున్నానని, ఫిబ్రవరి 5న బీజేపీకి ఓటు వేసేందుకు ప్రతి ఒక్క కార్యకర్త తమతో ఐదుగురిని పోలింగ్ కేంద్రానికి తీసుకెళ్లాలని సూచించారు.

## మావోయిస్టుల కుట్ర భగ్నం



**ఛత్తీస్‌గఢ్ :** ఛత్తీస్‌గఢ్‌లో మవోయిస్టులు, భద్రత దళాల మధ్య బీకర పోరు జరుగుతోంది. అలాంటి వేళ.. మావోయిస్టుల కుట్రను భద్రతా బలగాలు ఆదివారం భగ్నం చేశాయి. బీజాపూర్ జిల్లా ఊసూరు పోలీస్ స్టేషన్ పరిధిలో మావోయిస్టులు అమర్చిన ఐఈడీ బాంబ్‌ను భద్రతా దళాలు గుర్తించి.. వాటిని ధ్వంసం చేశాయి. ఊసూరు - ఆనపల్లి రహదారిలో 25 కేజీల ఐఈడీనీ బాంబ్ డిటెక్ట్ స్క్వాడ్ గుర్తించింది. అనంతరం ఈ ఐఈడీని సీఆర్‌పీఎఫ్ 196 బెటాలియన్ ఆధ్వర్యంలో ధ్వంసం చేశారు. మావోయిస్టుల కోసం భద్రతా దళాలు కూంబింగ్ నిర్వహిస్తున్నాయి. అందులోభాగంగా ఊసూరు–ఆనపల్లి రహదారిపై ఈ ఐఈడీని గుర్తించాయి. మరోవైపు బీజాపూర్ జిల్లాలోని గంగలూరు పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం ఎన్‌కౌంటర్ చోటు చేసుకుంది. ఈ ఎన్‌కౌంటర్‌లో ఎనిమిది మంది మావోయిస్టులు హతమయ్యారు. ఇద్దరు జవాన్లు గాయపడ్డారు. ఈ ఘటన స్థలంలో ఆయుధాలను భద్రతా దళాలు స్వాధీనం చేసుకున్నాయి. గంగలూరు పీఎస్ పరిధిలోని అటవీ ప్రాంతంలో మావోయిస్టులు భారీగా సమావేశమైనట్లు నిఘా వర్గాల ద్వారా భద్రతా దళాలకు సమాచారం అందింది. దీంతో భద్రతా దళాలు కూబింగ్ చేపట్టాయి. దీంతో మావోయిస్టులకు పోలీసులు తారస పడ్డారు. దాంతో మావోయిస్టులు కాల్పులకు తెగబడ్డారు. ప్రతిస్పందనగా పోలీసులు సైతం కాల్పులు జరిపారు. మరోవైపు గత నెల రోజులుగా ఛత్తీస్‌గఢ్‌లో పలు ఎన్‌కౌంటర్లు జరిగాయి. వీటిలో దాదాపు 50 మంది మావోయిస్టులు మరణించారు. ఇంకా చెప్పాలంటే.. జనవరి 16వ తేదీన బీజాపూర్ జిల్లాలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో 18 మంది మావోయిస్టులు హతమయ్యారు. ఆ కొద్ది రోజులకే ఛత్తీస్‌గఢ్–ఒడిశా సరిహద్దుల్లోని గరియాబంద్ జిల్లా కుల్హాడీఘాట్ అటవీ ప్రాంతంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు రామచంద్రారెడ్డి ప్రతాప్‌రెడ్డి అలియాస్ చలపతి అలియాస్ జయరాం మృతి చెందారు. ఆయనపై రూ. కోటి రివార్డుంది. ఈ ఎన్‌కౌంటర్‌లో మొత్తం 24 మంది మరణించారు. 2026, మార్చి మాసాంతానికి దేశంలో మావోయిస్టులను నిర్మూలించాలని కేంద్రం పకడ్బందీ వ్యూహ రచనతో ముందుకు వెళ్తోంది. ఆ క్రమంలో గతేడాది అంటే..2024లో ఛత్తీస్‌గఢ్‌లో మొత్తం 219 మంది మావోయిస్టులను భద్రతా బలగాలు మట్టుబెట్టాయని గణాంకాలు స్పష్టం చేశాయి. దేశంలో అన్ని రాష్ట్రాల్లో మావోయిస్టులు తుడిచి పెట్టుకు పోయారు. కానీ ఛత్తీస్‌గఢ్‌లోని దండకారణ్యంలో మాత్రం ఇంకా మావోయిస్టులు అలజడి ఉంది. ఈ నేపథ్యంలో ఆ రాష్ట్రంలో సైతం మావోయిస్టులను నిర్మూలించేందుకు కేంద్రం నడుం బిగించింది.

## గిరిజన వ్యవహారాల శాఖను ఉన్నత కులాల వారికి ఇవ్వాలి



**న్యూఢిల్లీ:** కేంద్ర పెట్రోలియం శాఖ సహాయ మంత్రి సురేష్ గోపి వివాదస్పద వ్యాఖ్యలు చేశారు. గిరిజన వ్యవహారాల శాఖను ఉన్నత కులాల వారికి ఇవ్వాలని అన్నారు. నటుడి నుంచి రాజకీయ నేతగా మారిన సురేష్ గోపి ఆదివారం ఢిల్లీలో జరిగిన బీజేపీ ఎన్నికల ప్రచారంలో మాట్లాడారు. గిరిజన వ్యవహారాల శాఖను ఉన్నత కులాలు వారు పర్యవేక్షిస్తేనే నిజమైన పురోగతి సాధ్యమవుతుందని అన్నారు. 'గిరిజన సమాజానికి చెందిన వ్యక్తి మాత్రమే ఆ వ్యవహారాల శాఖ మంత్రి అవుతున్నారు. ఇది మన దేశానికి శాపం. గిరిజన సమాజం వెలుపల నుంచి ఒకరిని వారి సంక్షేమం కోసం నియమిం చాలనేది నా కల. నా భావన. ఒక బ్రాహ్మణుడు లేదా నాయుడు ఆ శాఖ బాధ్యతలు చేపట్టనివ్వండి. గణనీయమైన మార్పు ఉంటుంది' అని అన్నారు. కాగా, అదే విధంగా గిరిజన నాయకులకు ఉన్నత వర్గాల సంక్షేమ శాఖ ఇవ్వాలని సురేష్ గోపి సూచించారు. మన ప్రజాస్వామ్య వ్యవస్థలో అలాంటి మార్పు జరుగాలని అన్నారు. అలాగే గిరిజన వ్యవహారాల శాఖను నిర్వహించాలనే తన కోరికను కూడా ఆయన వ్యక్తం చేశారు. ఆ మంత్రిత్వ శాఖను తనకు కేటాయించాలని ప్రధాని మోదీని కోరినట్లు తెలిపారు. అయితే, శాఖల కేటాయింపులో కొన్ని విధానాలు ఉన్నాయని అన్నారు.

మరోవైపు కేరళలోని త్రిస్సూర్ ఎంపీ సురేష్ గోపి చేసిన ఈ వ్యాఖ్యలపై ఆ రాష్ట్రంలో విమర్శలు వెల్లువెత్తాయి. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి బెనోయ్ విశ్వం తీవ్రంగా మండిపడ్డారు. కుల వ్యవస్థపై వ్యాఖ్యలు చేసిన సురేష్ గోపితోపాటు విద్య, సంక్షేమంలో కేరళ వెనుకబడిందని రాష్ట్రాన్ని అవమానించిన కేంద్ర సహాయ మంత్రి జార్జ్ కురియన్‌ను మంత్రి పదవుల నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు.

# మళ్లీ మాదే విజయం.. ఓటమి భయంతో బీజేపీ గూండాయిజం



ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలలో మళ్లీ విజయం తమదేనని ఆప్ కన్వీనర్ అర్వింద్ కేజ్రీవాల్ అన్నారు. ఆప్ చారిత్రాత్మక విజయం దిశగా దూసుకెళ్తుండగా.. బీజేపీ పరిస్థితి రోజురోజుకు దిగజారిపోయిందని ఎద్దేవా చేశారు. ఓటమి భయంతో బీజేపీ నేతలు ఢిల్లీలో గూండాయిజం చేస్తున్నారని ఆరోపించారు. ప్రజలపై దాడులు చేస్తున్న బీజేపీ శ్రేణులపై చర్యలు తీసుకోకుండా పోలీసులకు ఆదేశాలు వెళ్లాయని కేజ్రీవాల్ విమర్శించారు. ఢిల్లీలో ఈ విధమైన ఎన్నికలను ప్రజలు ఇంతకుముందు ఎప్పుడూ చూడలేదని కేజ్రీవాల్ అన్నారు. బీజేపీ గూండాయిజానికి వ్యతిరేకంగా అందరం ఏకం కావాల్సిన అవసరం ఉందని ఢిల్లీ ప్రజలకు పిలుపునిచ్చారు. బీజేపీ గూండాయిజాన్ని దేశం దృష్టికి తెచ్చేందుకు ప్రత్యేక హ్యాష్‌ట్యాగ్‌ను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. బీజేపీ లేదా అధికార యంత్రాంగం దాడులు చేసినా, వేధింపులకు గురిచేసినా ఈ హ్యాష్‌ట్యాగ్ ద్వారా సమాచారం ఇవ్వాలని కేజ్రీవాల్ కోరారు. మీకు జరగకపోయినా ఏదైనా ఘటన మీ దృష్టికి వస్తే 'అమిత్ షా గుండాగిరి హ్యాష్‌ట్యాగ్'ను వాడి తమకు సమాచారం ఇవ్వాలని కేజ్రీవాల్ సూచించారు. పోలీసులు మీతో తప్పుగా వ్యవహరించినా, అధికారులు లేదా బీజేపీ నేతలు మిమ్మల్ని వేధింపులకు గురిచేసినా హ్యాష్‌ట్యాగ్ ద్వారా తెలియజేయాలన్నారు. అమిత్‌షా ఢిల్లీ ప్రజలపై ఏ విధంగా గూండాగిరి చేస్తున్నరో దేశం మొత్తం చూస్తున్నదని వ్యాఖ్యానించారు. బీజేపీ మనలను భయపెట్టడానికి ఎన్ని ప్రయత్నాలు చేసినా మనం బెదరవద్దని సూచించారు. అంతేగాక, ఢిల్లీ ఎన్నికలకు ముందు మురికివాడల్లో నివసించే, ఆర్థికంగా బలహీనులైన వర్గాల వారి ఓటు హక్కును తొలగించడానికి పెద్ద కుట్ర జరుగుతోందని అర్వింద్ కేజ్రీవాల్ ఆరోపించారు. అంతేకాదు సర్వెంట్ క్వార్టర్స్, ధోబీ ఘాట్లు, మురికివాడల్లో నివసించేవారి నుంచి తనకు చాలా కాల్స్ వస్తున్నాయని, ఓటర్లకు రూ.3000 చొప్పున ఇస్తున్నారని ఆయన అన్నారు.

**స్వతంత్ర పరిశీలకులను నియమించండి..**
**ఈసీకి కేజ్రీవాల్ లేఖ**

**న్యూఢిల్లీ:** అసెంబ్లీ ఎన్నికలకు మరో మూడు రోజులే ఉండటంతో పార్టీల ప్రచారం ముమ్మరంగా సాగుతోంది. కార్యకర్తలపై దాడుల ఆరోపణలపై ఆమ్ ఆద్మీ పార్టీ చీఫ్, మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ ఎన్నికల కమిషన్‌కు ఆదివారంనాడు లేఖ రాశారు. తమ పార్టీ కార్యకర్తలపై దాడులు జరుగుతున్నాయని ఆయన ఆరోపించారు. న్యూఢిల్లీ నియోజకవర్గానికి స్వతంత్ర పరిశీలకులను నియమించాలని ఈసీని కోరారు. ఆప్ వలంటీర్లకు రక్షణ కల్పించాలని, కార్యకర్తలపై దాడులను నిలువరించడంలో విఫలమైన పోలీసు అధికారులను సస్పెండ్ చేయాలని కేజ్రీవాల్ ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ)కు విజ్ఞప్తి చేశారు. దాడుల ఘటనలకు బాధ్యులైన బీజేపీ కార్యకర్తలను అరెస్టు చేయాలని కోరారు. శనివారంనాడు రోహిణి ఏరియాలో జరిగిన బహిరంగం సభలో ఆప్ ఎమ్మెల్యే మొహిదర్ గోయల్‌పై దాడి జరిగిందన్నారు. సెక్టార్ 11లోని పాకెట్ హెచ్ నివాసులతో గోయెల్ మాట్లాడుతుండగా ఆయనపై దాడి జరిగినట్టు చెప్పారు. న్యూఢిల్లీ నియోజకవర్గంలో ప్రచారం చేయకుండా ఆప్ కార్యకర్తలపై బీజేపీ వర్కర్లు దాడికి పాల్పడినట్టు రాజ్యసభ ఎంపీ సంజయ్ సింగ్ సైతం ఎన్నికల కమిషన్‌కు శనివారంనాడు లేఖ రాశారు. ఢిల్లీలోని 70 అసెంబ్లీ స్థానాలకు ఫిబ్రవరి 5న పోలింగ్ జరుగనుండగా, ఫిబ్రవరి 8న ఫలితాలు వెలువడతాయి.



# నాగోల్ డివిజన్ లో, ఓలివ్స్ కేఫ్ ను,ప్రారంభించిన

**సామ రంగారెడ్డి.. కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ యాదవ్..**

ప్రజావినికిడి,(నాగోల్):నాగోల్ డివిజన్ పరిధిలోని ఓలివ్స్ కేఫ్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా,విచ్చేసిన రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షులు సామ రంగా రెడ్డి,నాగోల్ డివిజన్ కార్పొరేటర్ చింతల,అరుణ సురేందర్ యాదవ్, ఘనంగా ప్రారంభించారు.అనంతరం..కేఫ్ నిర్వాహకులు ముఖ్య అతిథులకు శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.కార్పొరేటర్ మాట్లాడుతూ నాణ్యమైన రుచులతో సుచి శుభ్రతతో పాటించాలని,అలాగే మున్ముందు మరిన్ని బ్రాంచ్ లు నెలకొల్పాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కేఫ్,యజమాని అక్షయ్,మహేష్ కుమార్,కుటుంబ సభ్యులు బంధు మిత్రులు,తదితరులు పాల్గొన్నారు.




# కేంద్ర బడ్జెట్ లో తెలంగాణకు తీవ్ర అన్యాయం..

**షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..**
**కేంద్ర బడ్జెట్లో తెలంగాణకు నిధుల కేటాయింపుపై అన్యాయం..**
**పిసిసి ఆధ్వర్యంలో హైదరాబాద్ లో ట్యాంక్ బండ్ వద్ద నిర్వహించిన నిరసన కార్యక్రమం..**





ప్రజావినికిడి,(హైదరాబాద్):
తెలంగాణ ప్రభుత్వం పలుమార్లు లక్ష 63 వేల కోట్ల కోసం కేంద్రాన్ని అర్థిస్తే, మొండిచెయ్యి చూపిందని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్ మండిపడ్డారు. గోదావరి మూసీ అనుసంధానానికి సంబంధించి ప్రస్తావనే రాలేదని,మూసీ పునరుజ్జీవం కోసం రూ.4 వేల కోట్లు అడిగితే రూపాయి ఇవ్వలేదన్నారు.మెట్రో విస్తరణకు కేంద్రం వాటా కింద నిధులు కేటాయించలేదని, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించిన ఐఐటీ, ఐఐఎం,ఐఐఐటీ, నవోదయ,సైనిక్ స్కూల్ ను పట్టించుకోకపోవడం దారుణమన్నారు. తెలంగాణకు రావాల్సిన పన్నుల వాటా,కేంద్ర ప్రత్యేక పథకాల గ్రాంట్ల విషయంలో రాష్ట్రానికి ప్రతీసారి అన్యాయమే జరుగుతోందని ఈ సారైనా న్యాయం చేస్తారనీ ఆశిస్తే ఈ సారి అన్యాయమే జరిగిందని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ గారు పేర్కొన్నారు.కేంద్ర బడ్జెట్ పై రాష్ట్ర ప్రభుత్వం పెట్టుకున్న ఆశలు నీరుగారాయని తెలిపారు.రాష్ట్రానికి చట్టబద్ధంగా రావాల్సిన వాటా, నిధులు తప్ప ఎలాంటి ఇతర కేటాయింపులు లేవు.విభజన చట్టం హామీలు సహా ఎలాంటి ప్రత్యేక ప్రస్తావన ఊసేలేదు అని అన్నారు.ఈధర్నా లో పాల్గొన్న ఎంపీ అనిల్ యాదవ్,ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ,ఏఐసీసీ కార్యదర్శి సంపత్ కుమార్,ఎమ్మెల్యేలు శ్రీ గణేష్,నాగరాజు, డీసీసీ అధ్యక్షులు రోహిన్ రెడ్డి, కార్పొరేషన్ చైర్మన్ లు మెట్టు సాయి కుమార్, మల్ రెడ్డి రాంరెడ్డి, చల్లా నర్సింహారెడ్డి, రియాజ్,మహిళ కాంగ్రెస్ చీఫ్ సునీత రావ్,తో పాటు షాద్ నగర్ నియోజక వర్గానికి చెందిన మండల అధ్యక్షులు జంగా నర్సింహులు,శ్రీకాంత్ రెడ్డి, కృష్ణ రెడ్డి,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ ఖాన్,మాజీ జడ్పీటీసీలు సభ్యులు తాంద్ర విశాల,ఎంపీపీ శివ శంకర్ గౌడ్,మాజీ సర్పంచ్ నరసప్పగూడ కృష్ణ,ఎంపీటీసీ లు కొమ్ము కృష్ణ,కుమార స్వామి గౌడ్,కంసాన్ పల్లి శేఖర్,సీనియర్ నాయకులు రఘు నాయక్,దంగు శ్రీనివాస్ యాదవ్,నరసింహ రెడ్డి,రాయికల్ శ్రీనివాస్,అలీం, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక



# ఆయన్ను తలచుకుంటూ వేదికపై రావడం



బాలీవుడ్ నటి సోనమ్ కపూర్ చాలా గ్యాప్ తర్వాత మీడియా ముందుకు వచ్చారు. ఇటీవల ఆమె ఓ ఫ్యాషన్ షోలో పాల్గొని సందడి చేశారు. ప్రముఖ ఫ్యాషన్ డిజైనర్ దివంగత రోహిత్ బాల్‌కు నివాళిగా శనివారం ఏర్పాటు చేసిన షోలో ఆమె పాల్గొన్నారు. ర్యాంప్ వాక్ చేసిన అనంతరం రోహిత్ బాల్‌ను గుర్తు చేసుకున్నారు. స్టేజి పైనే కన్నీళ్లు పెట్టుకున్నారు. దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయింది. రోహిత్ బాల్‌తో సోనమ్ కపూర్‌కు మంచి అనుబంధం ఉంది. ఆయన డిజైన్ చేసిన దుస్తులను ఆమె ఎక్కువగా సెలక్ట్ చేసుకునేవారు. ఈ షోలో పాల్గొవడానికి ముందు ఆమె సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టారు. “కళాత్మకత, దార్శనికతతో భారతీయ ఫ్యాషన్ రంగాన్ని లెజెండరీ రోహిత్ బాల్ ఉన్నత శిఖరాలకు తీసుకువెళ్లారు. ఆయన్ని గుర్తు చేసుకుంటూ ర్యాంప్‌పైకి అడుగుపెట్టడం భావోద్వేగంగా ఉంది. ఇది స్ఫూర్తిదాయకమైన ప్రయాణం” అని ఆమె పేర్కొన్నారు. 1961 మేలో శ్రీనగర్‌లో జన్మించిన రోహిత్ బాల్.. 1986లో తన సోదరుడు రాజీవ్‌తో కలిసి కెరీర్‌ను ప్రారంభించి దేశంలోని ప్రముఖ ఫ్యాషన్ డిజైనర్‌గా గుర్తింపు పొందారు. ఈ రంగంలో తనదైన ముద్ర వేసి అనేక అవార్డులు అందుకున్నారు. గతేడాది నవంబర్‌లో ఆయన మృతి చెందారు.




### హ్యాట్రిక్ కాంబినేషన్..

# ది ప్యారడైజ్ స్టన్నింగ్ వార్త షేర్ చేసిన నాని

టాలీవుడ్ న్యాచురల్ స్టార్ నాని అభిమానులను ఎంటర్‌టైన్ చేసేందుకు వరుస సినిమాలను లైన్‌లో పెట్టాడని తెలిసిందే. వీటిలో ఒకటి దసరా ఫేం శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో నటిస్తోన్న ది ప్యారడైజ్ నాని ఓదెల2 ప్రాజెక్టుగా వస్తోన్న ఈ మూవీకి సంబంధించి ఆసక్తికర విషయం షేర్ చేసింది నాని టీం.
ఈ చిత్రానికి పాపురల్ మ్యూజిక్ కంపోజర్ అనిరుధ్ రవిచందర్ సంగీతం అందించబోతున్నాడు. ఈ విషయాన్ని మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. మా హ్యాట్రిక్ కాంబినేషన్.. అనిరుధ్‌కు స్వాగతం అంటూ ట్వీట్ చేశాడు నాని. ఇప్పటికే నాని-అనిరుధ్ కాంబోలో వచ్చిన జెర్సీ, గ్యాంగ్ లీడర్ సినిమాలు మంచి టాక్ తెచ్చుకున్నాయని తెలిసిందే. ఇక హ్యాట్రిక్ సినిమా ఎలా ఉండబోతుందోనని అప్పుడే చర్చించుకోవడం మొదలుపెట్టారు నెటిజన్లు, మూవీ లవర్స్. ఈ మూవీని ఎస్‌ఎల్‌వీ సినిమాస్ బ్యానర్‌లో దసరా ఫేం సుధాకర్ చెరుకూరి తెరకెక్కిస్తున్నారు. హింస, రక్తపాతం, తుపాకులు. గ్లోరీ, ఒక మనిషి.. అంటూ ఇప్పటికే నాని- శ్రీకాంత్ ఓదెల టీం విడుదల చేసిన లుక్ నెట్టింట హల్ చల్ చేస్తోంది. ఈ చిత్రంలో కలెక్షన్ కింగ్ మోహన్ బాబు మెయిన్ విలన్‌గా కనిపించబోతున్నాడని వార్తలు వస్తుండగా.. దీనిపై నాని టీం నుంచి క్లారిటీ రావాల్సి ఉంది. నాని మరోవైపు హిట్ ఫేం శైలేష్ కొలను డైరెక్షన్‌లో మూడో పార్ట్ హిట్ 3 కూడా చేస్తుండగా.. ఈ చిత్రం షూటింగ్ దశలో ఉంది.




# ఆకాశంలో ఒక తారలో లక్కీ భాస్కర్ హీరో దుల్కర్ సల్మాన్

గతేడాది లక్కీ భాస్కర్ సినిమాతో సూపర్ హిట్టందుకున్నాడు మాలీవుడ్ స్టార్ యాక్టర్ దుల్కర్ సల్మాన్ ప్రస్తుతం బ్యాక్ టు బ్యాక్ ప్రాజెక్టులను లైన్‌లో పెట్టిన ఈ స్టార్ యాక్టర్ మరో తెలుగు దర్శకుడు పవన్ సాదినేని దర్శకత్వంలో ఆకాశంలో ఒక తార సినిమా చేస్తున్నాడని తెలిసిందే. దుల్కర్ బర్త్ డే స్పెషల్‌గా గతంలోవిడుదల చేసిన టైటిల్, ఫస్ట్ లుక్‌కు మంచి స్పందన వస్తోంది. దుల్కర్ సల్మాన్ కొత్త సినిమా ప్రయాణం మొదలైంది. ఆకాశంలో ఒక తార పూజా కార్యక్రమం హైదరాబాద్‌లో ఇవాళ ఘనంగా జరిగింది. దుల్కర్ సల్మాన్, పవన్ సాదినేని, అశ్వినీదత్, అల్లు అరవింద్‌తోపాటు పలువురు ప్రముఖులు ఈవెంట్‌కు హాజరయ్యారు. త్వరలోనే ప్రిన్సిపల్ ఫొటోగ్రఫీ మొదలు కానుంది. ఈ చిత్రంలో కోలీవుడ్ భామ సాత్విక వీరవల్లి హీరోయిన్‌గా డెబ్యూ ఇస్తోంది. సందీప్ గున్నం, రమ్య గున్నం నిర్మిస్తున్న ఈ మూవీ 2025లో విడుదల కానుండగా.. విడుదల తేదీపై క్లారిటీ రావాల్సి ఉంది. తెలుగు, తమిళం, మలయాళం, హిందీ భాషల్లో విడుదల కానున్నట్టు సమాచారం. లైట్ బాక్స్, స్వప్నా సినిమాస్, వైజయంతీ మూవీస్, గీతా ఆర్ట్స్ కాంబోలో వస్తున్న సినిమా కావడంతో అంచనాలు భారీగానే ఉన్నాయి.

# హస్య మూవీస్ బ్యానర్‌లో కిరణ్ అబ్బవరం



టాలీవుడ్ యాక్టర్ కిరణ్ అబ్బవరం గతేడాది క సినిమాతో ప్రేక్షకుల ముందుకొచ్చాడని తెలిసిందే. పాన్ ఇండియా బ్యాక్ డ్రాప్‌లో వచ్చిన ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద మంచి టాక్ తెచ్చుకుంది. కాగా ఈ టాలెంటెడ్ యాక్టర్ ప్రస్తుతం దిల్‌రుబా సినిమాలో నటిస్తుండగా.. ఫిబ్రవరి 14న గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ మూవీ రిలీజ్ కాకముందే కొత్త సినిమా ప్రకటించేశాడు కిరణ్ అబ్బవరం. మజాకా సినిమాకు తెరకెక్కిస్తున్న హస్య మూవీస్ బ్యానర్‌లో కొత్త సినిమా ప్రకటించాడు. ఈ సినిమా కిరణ్ అబ్బవరానికి 11వది కాగా.. హాస్య మూవీస్‌కు ఏడో సినిమా. అంతేకాదు ఈ మూవీ పూజా కార్యక్రమం రేపు ఉదయం 8:15 గంటలకు రామానాయుడు స్టూడియోలో నిర్వహించనున్నట్టు ప్రకటించారు. దర్శకుడు, టైటిల్‌తోపాటు నటీనటులు, ఇతర సాంకేతిక నిపుణుల వివరాలపై రేపు క్లారిటీ ఇవ్వనున్నారు మేకర్స్.

# గ్లోబల్ రేంజ్‌లో పుష్ప2 ట్రెండింగ్

అల్లు అర్జున్ నటించిన ‘పుష్ప 2’ సినిమా థియేటర్లలో విడుదలై రెండు నెలలైంది. డిసెంబర్ 5న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద సరికొత్త రికార్డులు సృష్టించింది. ‘బాహుబలి 2’ కలెక్షన్లను సైతం అధిగమించింది. ఇక కొన్ని రోజుల క్రితమే ఓటీటీలోకి పుష్ప 2 వచ్చేసింది. ఇప్పుడు డిజిటల్ స్ట్రీమింగ్ లోనూ ఈ మూవీ రికార్డులు బద్దలు కొడుతోంది. ఓటీటీ దిగ్గజం నెట్ ఫ్లిక్స్ లో స్ట్రీమింగ్ అవుతోన్న పుష్ప 2 సినిమాకు ప్రత్యేక గౌరవం దక్కింది. అదేంటంటే.. ఇక నెట్ ఫ్లిక్స్ తన సోషల్ మీడియా అధికారిక ఇన్ స్టా గ్రామ్ అకౌంట్ బయో చేంజ్ చేసింది. దిస్ పేజ్ అండర్ పుష్ప రూల్ అంటూ దీనికి క్యాప్షన్ ఇచ్చింది. అంటే మొత్తానికి నెట్ ఫ్లిక్స్ ను కూడా పుష్ప రాజ్ నే రూల్ చేస్తున్నాడన్నమాట. ‘పుష్ప 2’ సినిమా డిసెంబర్ 05న విడుదలైనప్పుడు లేని 25 నిమిషాల అదనపు సన్నివేశాలను ‘పుష్ప 2 రీలోడెడ్ వెర్షన్ లో చేర్చారు. ఇప్పుడు దీనినే నెట్‌ఫ్లిక్స్‌లో విడుదల చేశారు. ‘పుష్ప 2’ చిత్రం కన్నడ, తెలుగు, తమిళం, మలయాళ భాషల్లో నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్ అవుతోంది. త్వరలో హిందీ వెర్షన్ ను కూడా స్ట్రీమింగ్ కు తీసుకురానున్నట్లు చిత్ర బృందం తెలిపింది.
‘పుష్ప 2’ సినిమా ఇప్పటికే నెట్‌ఫ్లిక్స్‌లో విడుదలైంది. డిసెంబర్ 05న విడుదలైనప్పుడు లేని 25 నిమిషాల అదనపు సన్నివేశాలను ‘పుష్ప 2’ సినిమాలో కూడా చేర్చి నెట్‌ఫ్లిక్స్‌లో విడుదల చేశారు. ‘పుష్ప 2’ చిత్రం కన్నడ, తెలుగు, తమిళం, మలయాళ భాషల్లో నెట్‌ఫ్లిక్స్‌లో విడుదలైంది.



Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District - 500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State.
Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613